07 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 100 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



ఆదిలాబాద్ లోని భారీ 54 అడుగుల గణనాథుని నిమజ్జనం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

# పులకించిన భక్తజనం

- శోభాయమానంగా గనేశ్ నిమజ్జనోత్సవం
- ట్యాంక్ బండ్ పరిసరాల్లో పండగశోభ
- మధ్యాహ్నానికి బడా గణేశ్ నిమజ్జన పూర్తి





**హైదరాబాద్,సెప్టెంబర్6( వెలుతురు):**
వినాయ నిమజ్జన ఘట్టం కన్నుల పండువగా సాగింది. కేరింతలు, డ్యాన్సులు, భక్తి పారవశ్యం మధ్య చిందులేస్తూ సాగరతీరానికి సాగినయాత్ర కనువిందు చేసింది. ఉదయం మొదలైన శోభాయాత్ర రాత్రి వరకు కొనసాగింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్టీఆర్ మార్గ్‌లోని బాహుబలి క్రేన్ పాయింట్ 4 వద్ద నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య మహాగణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. అంతకుముందు వినాయకుడికి ఉత్సవ సమితి నిర్వాహకులు తుది పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం 7 గంటలకు బడా గణేశ్ శోభాయాత్ర వైభవంగా





# నిమజ్జనోత్సవాల్లో సిఎం రేవంత్

- ఆకస్మికంగా వచ్చి పరిశీలించిన సిఎం,
- భక్తులకు అభివాదం చేస్తూనే సూచనలు

# నిమజ్జనోత్సవాలు భేష్...

- జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు
- శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు
- ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 06:**



కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా క్రుతజతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావరణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా కౌంటర్లు ఓపెన్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసాదాల వితరణ, మంచి నీళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సేవ చేసిన వివిధ సంస్థలు, వ్యాపారులు, సంఘాలు, ధార్మిక సంస్థలకు అభినందనలు తెలియజేశారు. హిందూ ఐక్యతకు, ప్రశాంత వాతావరణంలో హిందువులంతా ఏకమై పండుగల ఉత్సవాల నిర్వహించడంలో కరీంనగర్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.

# ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్

- ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6( వెలుతురు):**
ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారంనాడు ఫోన్‌లో మాట్లాడారు. వివిధ రంగాల్లో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలలో పురోగతిని సమీక్షించారు. ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడే మార్గాలపై కూడా చర్చించారు. మాక్రాన్‌తో సంభాషణల వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అధ్యక్షుడు మాక్రాన్‌తో చక్కటి సంభాషణలు జరిగాయని, వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై సమీక్షించామని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధం సాధ్యమైనంత త్వరలో ముగిసేందుకు చేయాల్సిన ప్రయత్నాలతో సహా పలు అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. అంతర్జాతీయ శాంతి, సుస్థిరతను పెంపొందించడంలో ఇండియా-ఫ్రాన్స్ వ్యూహాత్మక



# ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి

- గేమ్ ఛేంజర్ కానుందన్న మంత్రి తుమ్మల



**ఖమ్మం,సెప్టెంబర్6( వెలుతురు):**
ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో దక్షిణ భారతదేశానికి గేమ్ చేంజర్‌గా మారి ఖమ్మం జిల్లాకు వరంగా మారబోతున్నదని రాష్ట్ర



## పేదలను, నిజాయితీ ఉద్యోగులను
# నెత్తిన పెట్టుకుంటాం

- ఇందిరమ్మ ఇండ్లకు డ్వాక్రా గ్రూపుల ద్వారా సాయం
- కోటి మంది మహిళలను కోటీశ్వరుల్ని చేయడమే సిఎం రేవంత్ ధ్యేయం
- వనపర్తి, గద్వాల జోగులాంబ జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
- దసరా నాటికి మండలానికి 10-15 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం
- ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్‌ను బలపరచండి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

- కెటిఆర్, హరీష్ రావులతో మంతనాలు



**గజ్వేల్,సెప్టెంబర్6( వెలుతురు):**
భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు వెళ్లి ఆయనతో ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. ఇప్పటికే కేటీఆర్ సహా పలువురు పార్టీ ప్రముఖులు అక్కడ ఉన్నారు. ఇటీవల

# గణేశ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

- ఏ పండగ అయినా తొక్కిసలాట రాకుండా చూస్తాం
- ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్


**హైదరాబద్,సెప్టెంబర్6( వెలుతురు):**
గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగో సారి అని సివి ఆనంద్ తెలిపారు. శనివారం నేషనల్ పోలీస్ అకాడమీ నుండి 170 మంది ట్రైనీ ఐపిఎస్ అధికారులతో కమిషనర్ సివి ఆనంద్‌తో ముఖాముఖిగా మాట్లాడారు. సివి ఆనంద్



## రాష్ట్రంలోని దేవాలయాల
# అభివృద్ధి ధ్యేయం

- రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ
- రూ.4.35 కోట్ల వ్యయంతో వరంగల్ (తూర్పు) లోని 6 దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి..

**వరంగల్ వెలుతురు 06 సెప్టెంబర్ 2025:**
రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి కొండా సురేఖ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని ఆరు దేవాలయాలకు 4.35 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేశాయిపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయంలో స్వామి వారి జన్మదినం సందర్భంగా కోటి దీపాలను వెలిగించే



# ముంబైలో ఉగ్ర బెదరింపులు

- నిందితుడిని పట్టుకున్న పోలీసులు
- స్నేహితుడిపై ప్రతీకారం కోసం ఉత్తుత్తి బెదిరింపులు

**ముంబయి,సెప్టెంబర్6( వెలుతురు):**
దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపిన విషయం తెలిసిందే. నగరమంతా మానవ బాంబులను మోహరించామని, వారు 400 కిలోల ఆర్డీఎక్స్‌తో కోటి మందిని చంపేస్తారంటూ వచ్చిన ఒక బెదిరింపు హెచ్చరిక ముంబయి పోలీస్ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించింది.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

- మంత్రి లోకేశ్ స్పష్టం



# ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

- కోటి రూపాయల కలశం తస్కరణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు పడ్డారు... ఏకంగా కోటి రూపాయలు విలువ చేసే కలశాన్ని ఎత్తుకుపోయారు..! ఈ ఘటన ఈ నెల 2వ తేదీన జరిగిందని పోలీసులు తెలిపారు. ఎర్రకోట పార్కులో నిర్వహించిన జైన మతపరమైన ఆచారం నుండి ఒక అమూల్యమైన కలశం మాయమైంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా ఈ మత ఆచారానికి వచ్చిన సమయంలో ఈ విషయం

(మొదటి పేజీ తరువాయి..)

## ఆదిలాబాద్ లోని భారీ 54 అడుగుల గణనాథుని నిమజ్జనం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 06:**
తెలంగాణ రాష్ట్రంలోనే ఖైరతాబాద్ తర్వాత ఎత్తయిన భారీ గణనాథుని నిమజ్జనం ఆదిలాబాద్ లో ప్రారంభమైంది. కుమార్ జనతా గణేష్ మండల్ వారు ప్రతిష్టించిన 54 అడుగుల భారీ ఎత్తయిన గణనాధుని ప్రతిష్టించిన చోటే శనివారం నిమజ్జనం చేపట్టారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ బోర్ మోటార్ స్విచ్ ఆన్ చేయాగ, పైప్ లైన్ కనెక్షన్ తో భారీ గణనాథునిపై నీటి ప్రవాహంతో నిమజ్జనం ప్రారంభమైంది. మండపం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## పేదలను, నిజాయితీ ఉద్యోగులను నెత్తిన పెట్టుకుంటాం

**వెలుతురు పెద్దమందడి/ గద్వాల్/ హైదరాబాద్ సెప్టెంబర్ 06:**
రాష్ట్రంలో నిరుపేదలందరికీ రానున్న మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నిరుపేదలను, నిజాయితీ ప్రజలకు సేవలందించే ఉద్యోగులను కూడా ఈ ఇందిరమ్మ ప్రభుత్వం నెత్తిన పెట్టుకుంటుందని తెలిపారు.

రాష్ట్రంలోని వనపర్తి జిల్లా పెదమందడి మండలం మంగంపల్లి, గద్వాల జోగులాంబ జిల్లా గద్వాలలో శనివారం నాడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు, ఇండ్ల మంజూరు పత్రాల అందజేత కార్యక్రమాల్లో సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించకుండా వదిలేసిందని, కానీ కాళేశ్వరం ప్రాజెక్ట్ లో కమీషన్లకు కక్కుర్తిపడి అప్పుచేసి మరీ ప్రాజెక్ట్ను నిర్మించిందని ఆరోపించారు. అయినా రాష్ట్రంలో అక్కడక్కడ కొన్ని ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి అరకొరగా వదిలేస్తే అలా మిగిలిపోయిన 1275 ఇండ్లను మేమే పూర్తిచేసి లబ్దిదారులకు ఇస్తున్నామని వివరించారు.

గృహ నిర్మాణంలో ఎవరికీ అసౌకర్యం కలగకుండా ప్రతిసోమవారం పూర్తయిన ఇంటి పరిమాణం మేరకు నిధులు
లబ్దిదారుల ఖాతాలలోనే జమచేస్తున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు పేదలకు డ్వాక్రా మహిళా సంఘాల ద్వారా రుణం మంజూరు చేసేలా చర్యలు చేపట్టడంతో ఇప్పటికి 900 మంది మహిళలకు 9కోట్ల రూపాయిల సాయం అందిందని మంత్రి వివరించారు.

నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి లక్షమంది మహిళలను లక్షాధికారులను చేస్తామని ప్రకటించారని, అదే రీతిలో పేదలను ఆదుకుంటున్న నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని చెప్పి వివిధ సంక్షేమ పథకాలను చేపట్టి అందిస్తున్నారని తెలిపారు.

ఇవేగాక రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం వివిధ పథకాలను అమలు చేస్తున్నామని వివరిస్తూ రైతుల మేలు కోసం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని, నిన్ననే 5000 మందికి పైగా గ్రామపరిపాలనాధికారులను నియమించామని తెలిపారు. వచ్చే దసరా నాటికి ప్రతి మండలానికి 10-15 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమిస్తామని ప్రకటించారు.
ప్రజలకు మేలు చేసే ఇందిరమ్మ ప్రభుత్వాన్ని గుర్తుంచుకొని రాబోయే ఏ ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ను బలపరచాలని మంత్రి పొంగులేటి కోరారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్

భాగస్వామ్యం కీలక పాత్ర కొనసాగించాలని కూడా నిర్ణయించినట్టు- చెప్పారు. కాగా, 2026 ఫిబ్రవరిలో ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు భారత్ అతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సుకు హాజరుకావాలని మాక్రాన్తో జరిపిన సంభాషణల్లో మోదీ ఆహ్వానించారని, మాక్రాన్ అంగీకరించినందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ శాంతి, సుస్థిరత కోసం ఇరుదేశాలు ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ, కలిసి పనిచేయాలని కూడా ఉభయనేతలు నిర్ణయించినట్టు- పేర్కొంది. గత నెల రోజుల్లో మోదీ-మాక్రాన్ ఫోనులో సంభాషించుకోవడం ఇది రెండోసారి. ఆగస్టు 21 మోదీకి మాక్రాన్ ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం, గాజాలో ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలపై శాంతియుత పరిష్కారం కనుగొనే విషయంపై చర్చించారు. అమెరికాతో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యం ఏర్పడింది.

## ఫామ్‌హౌజ్‌లో కెసిఆర్ సుదీర్ఘ చర్చలు

అసెంబ్లీలో చోటు-చేసుకున్న పరిణామాలు, కాళేశ్వరంపై దర్యాప్తును సీబీఐకి అప్పగించడం, ఎమ్మెల్సీ పదవికి, భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కవిత రాజీనామా చేయడం తదితర అంశాలపై వీరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఎర్రవల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో సుదీర్ఘంగా చర్చలు కొనసాగాయి. మాజీ మంత్రులు కేటీ-ఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ భేటీ- అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నట్లు- తెలుస్తోంది. హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై ఆసక్తికర చర్చ జరుగుతున్నట్లు- సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐకి ప్రభుత్వం అప్పగించిన విషయంపై ఆదివారం కూడా సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. కొద్దిసేపటి క్రితమే.. ఫామ్ హౌస్ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లినట్లు- సమాచారం. అయితే.. ఫామ్ హౌస్‌లోనే హరీష్ రావు, కేటీఆర్ ఉండనున్నట్లు- తెలుస్తోంది. ఈ మేరకు రేపటి సమావేశాల తరువాత మీడియా సమావేశం లేదా ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. అయితే మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై తాజాగా మాజీ మంత్రి హరీష్ రావు స్పందించిన విషయం తెలిసిందే. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన నిబద్ధత అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షల మేరకే పనిచేయాల్సిన బాధ్యత తనపై ఉందని నొక్కిచెప్పారు. తెలంగాణ అభివృద్ధిలో ఓ కార్యకర్తలాగా తాను పాతికేళ్లు పనిచేశానని వ్యాఖ్యానించారు. తనపై, పార్టీపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. తనపై దిగజారుడు రాజకీయాలు మంచిది కాదని హరీష్‌రావు హితవు పలికారు. ఈ నేపథ్యంలో ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే సమావేశాల అనంతరం బీఆర్ఎస్ ఎలాంటి ప్రకటన చేస్తోంది అనే దానిపై సర్వాత్ర ఉత్కంఠ నెలకొంది.

## గణేశ ఉత్సవాల బందోబస్తు ఓ అనుభవం

హైదరాబాద్ నగరంలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తన అనుభవాన్ని పంచుకున్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని వివరించారు. గణేష్ ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు ఎలా నిర్వహిస్తారో వివరిస్తూ, ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని ఆనంద్ పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఈ ఉత్సవానికి ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు. గణేష్ ఉత్సవం, మిలాద్ ఉన్ నబీ, బోనాలు, దసరా నవరాత్రులు, హనుమాన్ ర్యాలీ, శ్రీ రామనవమి ర్యాలీ వంటి పండుగల సందర్భంగా తొక్కిసలాటలు జరగకుండా హైదరాబాద్ పోలీసులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక, సన్నాహాలు, వ్యూహాలు మరియు ఇతర చర్యల గురించి ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్ అనుమతి ఫారాలు, విగ్రహాలకు జియోట్యాగింగ్, డ్రోన్‌లు, యాప్‌లు, సిసిటివిల వాడకం, అలాగే మల్టీ-ఏజెన్సీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి సాంకేతికతను పోలీసులు ఎలా వినియోగిస్తున్నారో కూడా కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రామ్ నివాస్ సేపట్, ఐపీఎస్, కల్మేశ్వర్ సింగేన్వార్, ఐపీఎస్ మరియు పుష్ప, డీసీపీ, పాల్గొన్నారు.

# పులకించిన భక్తజనం

ప్రారంభమైంది. రాజ్‌దూత్ సర్కిల్, -టె-లిఫోన్ భవన్, తెలుగుతల్లి ÷-లఫైఓవర్ మీదుగా వినాయకుడు ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంతోపాటు- ఎన్టీఆర్ మార్గ్‌లో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఖైరతాబాద్ మహా గణపతికి నభూతో నభవిష్యతి అనేలా కనివినీ ఎరుగని రీతిలో భక్తజనం ఘనంగా వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు- చేసిన బాహుబలి క్రేన్ పాయింట్ 4 దగ్గర బడా గణపతి నిమజ్జనం అనుకున్న సమయానికే ప్రశాంతంగా ముగిసింది. వేలాది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ.. మళ్లీ తిరిగి రావయ్యా వినాయకా.. అంటూ వైభవోపేతంగా సాగనంపారు. నిమజ్జనానికి ముందు ఉత్సవ సమితి సభ్యులు శాస్త్రోక్తంగా తుదిపూజలు నిర్వహించారు. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తుతో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా ఖైరతాబాద్ బడా గణపతి భక్తులకు దర్శనమిచ్చాడు. 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. ఇది ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాల 71వ సంవత్సరం. కోట్లాది మంది భక్తులను నవరాత్రుల్లో బడా గణేషుని దర్శనం చేసుకుని పరవశించిపోయారు. తొమ్మిది రోజుల పూజల అనంతరం సరిగ్గా ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ గణేషుని శోభాయాత్ర ఆరంభమైంది. వెల్డింగ్ వర్క్, -టె-లిఫోన్ భవన్, తెలుగు తల్లి ÷-లఫైఓవర్, సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా వినాయకుడి రథయాత్ర కన్నులపండువగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల కల్లా ట్యాంక్ బండ్ చేరుకుంది. సుమారు 70 అడుగుల భారీ క్రేన్ సాయంతో ఖైరతాబాద్ గణపతిని నెమ్మదిగా ఎత్తి, భక్తుల నినాదాల మధ్య హుస్సేన్ సాగర్‌లో గంగమ్మ ఒడికి చేర్చారు. నగరవ్యాప్తంగా ఉన్న వేలకొద్దీ గణనాథులు గంగమ్మ ఒడికి చేరుకునేందుకు రహదారులపై బారులు తీరారు. దీంతో హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలు జనసంద్రాన్ని తలపించాయి. మహగణపతితో పాటు- అనేక వినాయక విగ్రహాలు ఒకేసారి దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.

### నిమజ్జనోత్సవాల్లో సిఎం రేవంత్

హుస్సేన్ సాగర్ వద్ద నిమజ్జనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. భక్తులు, సందర్శకులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీఎం విజ్ఞప్తి చేశారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి వేదికపై నుంచి భక్తులకు అభివాదం చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులతో కలిసి నినాదాలు చేశారు. క్రేన్ నెం.4వద్ద నిమజ్జనాలను పరిశీలించారు. నిమజ్జనం ఏర్పాట్లను కలెక్టర్ హరిచందన సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా విధుల్లో పాల్గొన్న అన్ని విభాగాల సిబ్బందిని సీఎం అభినందించారు. నిమజ్జనాలు పూర్తయ్యే వరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ముందస్తు సమాచారం లేకుండా సాదాసీదాగా సీఎం రేవంత్‌రెడ్డి హుస్సేన్ సాగర్ వద్ద ప్రత్యక్ష కావడంతో భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా హుస్సేన్ సాగర్ వద్దకు సీఎం వచ్చి ఏర్పాట్లను పరిశీలించడం పట్ల భాగ్యనగర్ ఉత్సవ్ సమితి ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నగర వ్యాప్తంగా వినాయక నిమజ్జనాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాల వేడుకను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా ట్యాంక్‌బండ్‌కు సీఎం వచ్చినట్లు- సమాచారం. నిమజ్జనాల నేపథ్యంలో అధికారులు చేసిన భద్రత ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. అనంతరం ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సాధారణ వ్యక్తిగా ట్యాంక్ బండ్ వద్దకు వచ్చి నిమజ్జనం ఏర్పాట్లు- పరిశీలించారు. రేవంత్ రెడ్డి రావడంతో భారీగా ప్రజలు తరలివచ్చారు. ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు కదిలారు. అత్యంత తక్కువ సంఖ్యలో భద్రత సిబ్బందితో.. మూడు కార్ల ఎస్కార్ట్‌తో సీఎం ట్యాంక్‌బండ్‌కు చేరుకున్నారు. నిమజ్జనం జరుగుతున్న తీరును అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. గణేశ్ నిమజ్జనాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. వినాయక నిర్వాహకులు, ప్రజలు అధికారులకు సహకరించాలని సీఎం స్పష్టం చేశారు.

## ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి

వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. శనివారం ఖమ్మం నగర శివారులో ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు, మున్నేరు బ్రిడ్జి పనులను ఆయన తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ- ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఖమ్మం???దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటు-లో తేవాలని ఆదేశించారు. ఉత్తర, దక్షిణ భారతాన్ని కలుపుతూ కనెక్టింగ్ హైవేగా ఖమ్మానికే కాదు.. తెలంగాణకు గేమ్ చేంజర్‌గా మారుతుందని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తికావడం వల్ల గంటన్నర సమయంలో ఖమ్మం నుంచి రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు. సూర్యాపేట నుంచి విజయవాడ వెళ్లకుండా ఖమ్మం మీదుగా వైజాగ్, గోదావరి జిల్లాలవారు, ఒడిశా వెళ్ళేవారికి ప్రయాణం 150 కిలోమీటర్లు తగ్గుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని, రూ.3,500 కోట్లతో ఈ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ రూపకల్పనలో జాప్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. దంసలాపురం ఎగ్జిట్ ఎ÷-లాన్‌లో ముందు లేకపోవడం వల్లనే పనుల్లో జాప్యం జరిగిందన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎగ్జిట్ పనులు తో పాటు- మున్నేరు బ్రిడ్జి రైల్వే ÷-లఫైఓవర్ నిర్మాణ పనులు కూడా నవంబర్ నాటికి కావాలన్నారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హైటెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్నిపనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి -జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం- దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబి త్వరగా పూర్తిచేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతులకు ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు- చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు- ఉన్నందున 365 రోజుల పాటు- హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జితో పాటు- ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ- ఛైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్‌డిఒ నర్సింహారావు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరికరుణ సైదుబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,వ డ్డెబోయిన నర్సింహారావు, బ్రహ్మారెడ్డి, ఏడుకొండలు, అంజిరెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి ధ్యేయం

కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొని ఒత్తులు వెలిగించారు. అనంతరం మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ మట్టేవాడ భోగేశ్వర స్వామి దేవాలయం, దేశాయిపేట రంగనాయక స్వామి దేవాలయం, కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, గోవిందరాజుల గుట్ట వద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం, కాశీ విశ్వేశ్వర రంగనాయక స్వామి దేవాలయం కాశిబుగ్గ, అబ్బని కుంట లోని మహేశ్వరి దేవాలయాల అభివృద్ధి నవీకరణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భక్తులకు సౌకర్యార్థంగా ఉండే విధంగా ప్రణాళికబద్ధంగా ఆలయాల్లో నిర్మాణాలు చేపట్టాలని, ఆలయాలకు రంగులు వేసి కొత్తదనాన్ని తీసుకోరావాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. తూర్పు నియోజకవర్గానికి 18 దేవాలయాల అభివృద్ధి పనులకు మంజూరు చేశామని, అందులో భాగంగా నేడు ఆరు దేవాలయాల అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.మిగిలిన దేవాలయాల అభివృద్ధి పనులను త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు.

దశలవారీగా అన్ని ఆలయాల అభివృద్ధి, నవీకరణ, పునరుద్ధరణ చేయడతామని తెలిపారు. కాతీయుల కాలం నాటి చారిత్రాత్మక దేవాలయాలు వరంగల్ లో అధికంగా ఉన్నందున వాటిని పునరుద్ధరణ చేసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పురావస్తు, పర్యాటక శాఖలకు సంబంధించిన దేవాలయాలను కూడా అభివృద్ధి చేయుటకు గాను ఆయా శాఖల నుండి అనుమతి కొరకు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

పురావస్తు శాఖ వారి అనుమతి మంజూరైన తదుపరి ఆయా దేవాలయం అభివృద్ధి చేస్తామని, దేవదాయ శాఖకు సంబంధించిన అన్ని దేవాలయాలకు, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రిగా తాను నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని ఈ సందర్భం గా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు రామ తేజస్వి శిరీష్ కావేటి కవిత చింతాకుల అనిల్ కుమార్ ఓని స్వర్ణలత భాస్కర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ ఎండోమెంట్ అధికారి సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

**అమరావతి,సెప్టెంబర్6( వెలుతురు):**
రానున్న 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు సీడాప్ ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు-.. ఇకపై చదువుతోపాటే విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్లు- తెలిపారు.సీడాప్ శిక్షణతో జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువతను విద్య, ఐటీ-శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సీడాప్ ద్వారా 5 ఏళ్లలో 50వేలమందికి విదేశీ ఉద్యోగాలు లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. గ్రామీణ యువతకు ఇదో గోల్డెన్ అవకాశమని జర్మనీలో ఉద్యోగాలు పొందిన యువత తెలిపారు. విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు- వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తంచేశారు. పేద కుటు-ఁబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

## ముంబైలో ఉగ్ర బెదరింపులు

వినాయక నిమజ్జనం వేళ ... ఈ బెదిరింపు మెయిల్ రావడంతో పోలీసులంతా అప్రమత్తమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా భద్రతను కట్టు-దిట్టం చేశారు. ఈ బెదిరింపులపై దర్యాప్తు చేపట్టిన అధికారులు తాజాగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు బీహార్‌లోని పాటలీపుత్రకు చెందిన అశ్వినీ కుమార్‌గా గుర్తించారు. అతడిని నోయిడాలో అరెస్టు చేశారు. తన స్నేహితుడిపై ప్రతీకారం తీర్చుకోవడానికే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో తెలిసింది. ఫిరోజ్ అనే వ్యక్తి తనపై 2023లో కేసు పెట్టాడని, దీంతో మూడు నెలలు జైలు శిక్ష అనుభవించినట్లు- నిందితుడు తెలిపాడు. దీంతో కోపంతో రగిలిపోయిన అతడు.. దీనికి ప్రతీకారంగానే ఈ నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు- వివరించాడు. ఈ మేరకు నిందితుడి నుంచి ఏడు మొబైల్ ఫోన్స్, మూడు సిమ్ కార్డ్స్, ఆరు మెమరీ కార్డ్స్ తదితర వస్తువులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబై ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ అధికార వాట్సాప్ నంబర్‌కు గత శుక్రవారం ఒక బాంబు బెదిరింపు మెసేజ్ వచ్చింది. తాము పాకిస్థాన్‌కు చెందిన లష్కరే జీహాదీ గ్రూప్‌నకు చెందినవారమని, 14 మంది ఉగ్రవాదులు నగరంలోకి ప్రవేశించారని, అనంత చతుర్దశి సందర్భంగా నగరంలోని 34 చోట్ల 34 మానవ బాంబులను మోహరించామని అందులో తెలిపారు. మానవ బాంబులతో కూడిన పలు వాహనాలను ముంబై నగరమంతా మోహరించామని, వారి వద్ద ఉన్న 400 కేజీల ఆర్డీఎక్స్ వల్ల కోటి మంది మరణిస్తారని మెసేజ్‌లో బెదిరించారు. వెంటనే దీనిపై అధికారులకు సమాచారం ఇవ్వడంతో -క్రై-మ్ బ్రాంచ్ దీనిపై దర్యాప్తు ప్రారంభించింది. యాంటీ- -టె-ర్రరిస్ట్ స్క్వాడ్, ఇతర దర్యాప్తు సంఘాలు కూడా రంగంలోకి దిగాయి. పోలీసులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. తాజాగా నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో విషయం తెలిసింది.

### ఢిల్లీలోని ఎర్రకోటలో దొంగలు

వెలుగుచూసింది. ఆయనను స్వాగతిస్తున్న సమయంలో ... కలశం కనబడలేదు. వ్యాపారవేత్త సుధీర్ జైన్ ప్రతిరోజూ పూజ కోసం ఆ కలశాన్ని తీసుకువచ్చేవారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ పోలీసుల కథనం మేరకు ... కలశాన్ని దొంగిలించిన నిందితుడి కదలికలు సీసీటీ-వీ ఫుటేజీలో రికార్డయ్యాయి. పోలీసులు నిందితుడిని కూడా గుర్తించారు. త్వరలోనే అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఎర్రకోట సముదాయంలోని జైన సమాజం ఆధ్వర్యంలో కలశ పూజ ఆచారం ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 9 వరకు కొనసాగుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు కోట్ల రూపాయల విలువైన కలశాన్ని దొంగిలించారు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలతో ప్రయత్నాలు ప్రారంభించారు. దొంగిలించిన కలశం చాలా విలువై నదని, దాని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. మొత్తం కలశం బంగారం, వజ్రాలతో పొదిగి ఉందని, ఇది 760 గ్రాముల బంగారంతో తయారు చేసిందని చెబుతున్నారు. కలశంపై 150 గ్రాముల వజ్రాలు, మాణిక్యాలు, పచ్చలు పొదిగి ఉన్నాయని సమాచారం. ఇంత విలువైన కలశం దొంగతనం కలకలం సృష్టించింది. దీనికి ముందు కూడా ఎర్రకోట వద్ద భద్రతా లోపం బయట పడింది. ఆగస్టు 2న, ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు బాంబును గుర్తించలేకపోయినప్పుడు ఒక కేసు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ పోలీసుల కథనం ప్రకారం ... ఆగస్టు 2న స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల రిహార్స్‌లో భాగంగా మాక్ డ్రిల్ కోసం స్పెషల్ సెల్ బృందం సాధారణ దుస్తుల్లో వచ్చింది. వారు తమతో పాటు- నకిలీ బాంబును తీసుకుని ఎర్రకోటలోకి ప్రవేశించారు. కానీ ఎర్రకోట భద్రత కోసం మోహరించిన పోలీసులు ఆ బాంబును గుర్తించలేకపోయారు. అప్పుడు నిర్లక్ష్యం కారణంగా పోలీసులను కూడా సస్పెండ్ చేశారు. ఇప్పుడు దొంగతనం సంఘటన వెలుగులోకి వచ్చింది.

# పీసీబీ సైంటిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 06:



తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి శాస్త్రవేత్తల అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ నేతృవంలో ఆ సంఘం జనరల్ సెక్రటరీ, కార్యనిర్వాహక సభ్యులు రాష్ట్ర మంత్రి కొండా సురేఖను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మొట్ట మొదటి రిజిస్టర్డ్ అసోసియేషన్ ఏర్పాటు చేశామని మంత్రి సురేఖకు వివరించారు. తమ సమస్యలను ఉన్నత అధికారులకు, ప్రభుత్వానికి తెలియచేయడానికి పర్యావరణ కాలుష్యం నిరోధించడానికి ఈ అసోసియేషన్ కృషి చేస్తుందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సైంటిఫిక్ అసోసియేషన్ ఏర్పడిన సందర్భంగా మంత్రికి తమ సమస్యలు, ఇంకా విధులలో తమకు జరుగుతున్న వివక్షను తెలియజేశారు. విధులలో సముచిత ప్రాధాన్యత, ప్రాతినిధ్యం కల్పించటం లేదని తెలిపారు. ఇటీవల ప్రతిపాదించిన 42 పోస్టులలో కేవలం ఎనిమిది పోస్టులు మాత్రమే శాస్త్రవేత్తలకు కేటాయించి మిగతా అంతా ఇంజినీరింగ్ పోస్టుల తో కొత్త జోనల్, రీజనల్ ఆఫీసుల ఏర్పాటుకు ప్రతిపాదించారన్నారు. జోనల్ ఆఫీసుల్లో ఏర్పాటుకు జోనల్ ల్యాబ్ కూడా ఉండాలని, కాని వాటిని ప్రతిపాదించలేదని చెప్పారు. ఈ విధంగా అన్నింట తమకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వివరించారు. శాస్త్రవేత్తల కు కనీసం ఆఫీస్ లాగిన్ ఐడీలు కూడా ఇవ్వకుండా వారిని పర్యావరణ, పరిశ్రమలలో నమూనాలను సైతం సేకరించడానికి వినియోగించటం లేదని మంత్రికి తెలిపారు. కాగా వీరి విజ్ఞప్తి మేరకు పీసీబీలో జరుగుతున్నా వివక్షకు సంబంధించి పూర్తి వివరాలు తెప్పించుకుని పరిశ్రమల తనిఖీల్లో ఒక శాస్త్రవేత్త ను విధిగా ఉండాలన్న నిబంధనను విధిస్తామని హామీనిచ్చినట్టు తెలిసింది. ఇక లాగిన్? ఐడీ అన్నది ప్రతి అధికారికి ఇవ్వటానికి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకు శాస్త్రవేత్తలు చాలా ముఖ్యం కావున అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# భాగ్యనగరం తర్వాత అదిలాబాద్ కు ప్రత్యేక స్థానం

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 06:

భాగ్యనగరం తర్వాత అదిలాబాద్ కు ప్రత్యేక స్థానం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, వినాయక నిమర్జనం శోభాయాత్రలో భాగ్యనగరం తర్వాత ఆదిలాబాద్ కి ఎంతటి ప్రత్యేకత దక్కిందని దీనికి ఆదిలాబాద్ వాసులు గర్వపడాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు వినాయక చౌక్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శనివారం నిర్వహించిన సర్వజన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. ప్రపంచ దేశాలు మన దేశంలో హిందూ ధర్మ సంస్కృతి సాంప్రదాయాలపై దృష్టి సారించారన్నారు తర్వాత గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు











# ఏడాదిలో ఎన్నో అద్భుతాలు..

# మట్టి మనిషి మహేశన్న

ఒక టీచర్ 60 ఏండ్లకు రిటైర్ అయితడు.. ఒక మిలిట్రీ సిపాయి 40 ఏండ్లకు రిటైర్ అయితడు. కానీ ఒక రాజకీయ నాయకుడు జీవితాంతం ప్రజల కోసం పనిచేయాల్సిందే కదా. మట్టి మనిషి మహేశన్నకు ప్రజాసేవ చేయడమే. అలుపు ఉండదు. ఆకలి ఉండదు. రిటైర్ అంటూ అసలే ఉండదు. అలాగే విద్యార్థి దశ నుంచే విద్యార్థుల సమస్యలపై ఉద్యమించడం ప్రారంభించిన తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశన్న ఆ తర్వాత క్రీయాశీల రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజా సమస్యలే ఊపిరిగా నేటికీ సేవలు అందిస్తున్నారు. అందరివాడు మహేశన్నగా ఆయనపై ముద్ర ఉన్నది. పార్టీ పట్ల ఆయనకున్న విధేయతనే ఆయన్ను పార్టీ అధ్యక్షుడిగా నియమింపజేసేలా చేసింది. క్యాస్ట్, క్రీడ్, గాడ్, గాడ్ ఫాదర్ లేకున్నా.. కాంగ్రెస్ పార్టీలో ఎదుగొచ్చు అని చెప్పేందుకు నిలువెత్తు నిదర్శనం మహేశన్న ప్రయాణం. ఒక బీసీ బిడ్డగా తన రాజకీయ ప్రయాణం ఎంతోమంది పార్టీ యువ కార్యకర్తలకు ఆదర్శం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బీసీ పాలిటిక్స్ ట్రెండింగులో ఉన్నాయి. అదే తరుణంలో ఒక రాష్ట్రానికి బీసీ రాష్ట్ర అధ్యక్షులు అయితే ఏమీ చేయొచ్చో నిలువెత్తు నిరూపించిన నేత మన పీసీసీ చీఫ్.

తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిన్నరగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన సబ్బండ వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ రాష్ట్రాన్ని వికాసం వైపు కాంగ్రెస్ నడిపిస్తోంది. తెలంగాణ రైజింగ్ పాలనలో రైతులకు, మహిళలకు, యువతకు ఇలా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత లభిస్తున్నది. బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ సామాజిక న్యాయం దిశగా ముందుకు కదులుతున్నది. రెండు దఫాల కేసీఆర్ హయాంలో అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసం, అవినీతిని వెలికితీస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటికి రూ.17 వేల కోట్ల మిగులు బడ్జెట్లో ఉన్న తెలంగాణ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.6 లక్షల కోట్ల అప్పులకుప్పగా మార్చడంలో కేసీఆర్ పాత్ర ఏంటో అందరికీ తెలిసిందే. కేసీఆర్ చేసిన విధ్వంసానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా దిగజారి పోయింది. ఏమాత్రం ఆశాజనకంగా లేకపోయినా రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది. అధికారం చేపట్టిన రెండోరోజే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు



చేయడంతో సగటున రోజుకు 37 లక్షల మంది ఆడబిడ్డలు లబ్ధి పొందుతున్నది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో 50 లక్షలకుపైగా కుటుంబాలకు, రూ.500 గ్యాస్ సబ్సిడీతో 40 లక్షలకు పైగా కుటుంబాలకు భారీగా ప్రయోజనం చేకూరుతోంది. ఆరోగ్యశ్రీ బీమాను రూ.10 లక్షలకు పెంచి పేదల్లో భరోసాచ్చింది. బీఆర్ఎస్ డబుల్ బెడ్?రూం పేరుతో పేదలను మోసం చేయగా కాంగ్రెస్ మహిళల పేరిట 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించడం చరిత్రలో నిలిచిపోయే అంశం. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులివ్వకుండా నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 40 లక్షలకు పైగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియను షురూ చేసింది.

రాష్ట్రంలో కోటి మందికిపైగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంగా 'ఇందిరా మహిళా శక్తి' పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారితకు పెద్దపీట వేస్తోంది. అన్నదాతలకు అభయం హస్తం అందిస్తూ వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ అధిక పాధాన్యతిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.21 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేయడంతో 25 లక్షలకు పైగా రైతులకు లబ్ది కలిగింది. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు పేరిట ఎకరాకు రూ.10 వేలు ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేలు ఇస్తుండటంతో రైతులకు భారీ పెట్టుబడిగా మారింది. బీఆర్ఎస్ రైతుబంధును రియల్ ఎస్టేట్ భూములు, అన్యాక్రాంతం భూములకు ఇచ్చి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేయగా, కాంగ్రెస్ వ్యవసాయ యోగ్యతా భూములకే ఇచ్చి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చేసింది. వరి దండగ అని బీఆర్ఎస్ ప్రభుత్వం చెబితే, కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ ఇచ్చింది.

మహేశన్న నేతృత్వంలో రాష్ట్ర పార్టీ, రాష్ట్ర ప్రభుత్వానికి ఒక వారథిగా ఉంటున్నది. గత సంవత్సర కాలంగా తెలంగాణ పీసీసీ చీఫ్? గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆ మేరకు సమన్వయం కుదిరి ముందుకు నడుస్తున్నది. 2024 సెప్టెంబర్ 6న బాధ్యతలు స్వీకరించిన ఆయన, నేడు టీపీసీసీ ప్రెసిడెంటుగా సంవత్సర పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. ఈ కాలంలో పార్టీని ప్రజల వద్దకు ఎలా చేర్చాలన్న విషయంలో ఆయన పూర్తి మేర సఫలీకృతం అయ్యారు. అందుకోసం వ్యూహాత్మకంగా అడుగులు వేశారు.

గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ కార్యకర్తలు ఏ సమస్య వచ్చినా అసలు ఏమాత్రం పార్టీ ఆఫీసుకి వచ్చిన పరిస్థితి ఉండేది కాదు. కానీ, నేడు మహేశన్న నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఏమాత్రం కష్టం వచ్చినా గాంధీ భవన్ కు వస్తున్న పరిస్థితి నెలకొంది. పార్టీ కార్యకర్తల కోసమే కాకుండా సామాన్య ప్రజల కోసం తన పీసీసీ చీఫ్ అయ్యాక గాంధీ భవన్ కేంద్రంగా సరికొత్త ప్రొగ్రాంలు చేపట్టారు. మంత్రులతో ముఖాముఖి అందుబాటులో ప్రజా ప్రతినిధులు వంటి కార్యక్రమాల ద్వారా రైతులు, విద్యార్థులు, మహిళలు, కార్మికులు ఎవరికైనా నేరుగా మంత్రుల ఎదుటే తమ సమస్య చెప్పుకునే అవకాశం కల్పించారు. వాటిని అప్పటికప్పుడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవ అందించడంలోనే అంతిమ చర్యన్న సూత్రాన్ని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ పాటిస్తూ ముందుకు కదులుతున్నారు.

మహేశన్న చేపట్టిన జనహిత పాదయాత్ర నిజంగా జనంలోకి వెళుతున్నది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందేందుకు ఈ యాత్ర ఉద్దేశం. ప్రభుత్వం అధికారంలో ఉండగా ఒక పార్టీ అధ్యక్షుడు పాదయాత్ర చేసిన దాఖలాలు చరిత్రలో ఎక్కడా లేవు. ఇది కేవలం మహేశన్నకు మాత్రమే సొంతం. ఈ ఒక్క ఉదంతం చాలదా మహేశన్నకు ప్రజలంటే ఎంత ప్రేమనో తెలుసుకునేందుకు. 1980లో ఎన్ఎస్‌యూఐ ద్వారా విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి వచ్చిన... అంచలంచలుగా ఎదిగి ఈ స్థాయికి వచ్చారు. ఒక పార్టీని నమ్ముకొని రాజకీయాలు ప్రారంభించి... ఎంతటి కష్టం వచ్చినా ఆ పార్టీనే నమ్ముకుంటే గుర్తింపు వస్తుందన్నది కేవలం మహేశన్నను ఉదహరించవచ్చు. ఆ పదవి వచ్చాక ఎంజాయ్ చేయడం కాదు ప్రజల కోసం కష్టపడటం అన్నది కూడా ఆయన్ను చూసి నేటి తర నేర్చుకోవచ్చున్నది సుస్పష్టం.



మిద్దె శ్రీనివాసులు రజక,

# సజావుగా వినాయక విగ్రహాల నిమజ్జనం

**- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్**

హైదరాబాద్,సెప్టెంబర్6( వెలుతురు):

వినాయక విగ్రహాల నిమజ్జనం నిరాటంకంగా కొనసాగుతోందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. కీలకమైన ఖైరతాబాద్, బాలాపూర్ గణేశ్ విగ్రహాల నిమజ్జనం సజావుగా పూర్తయిందన్నారు. విగ్రహాల వాహనాలన్నీ రోడ్లపై క్యూలైన్‌లో వస్తున్నాయన్నారు. చిన్న చిన్న శోభాయాత్రలను ప్రధాన విగ్రహాలతో కలిసి పంపిస్తున్నట్లు- చెప్పారు. నిమజ్జనాల కోసం హుస్సేన్ సాగర్ చుట్టూ 40 క్రేన్లు ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను ప్రధాన మానిటరింగ్ కేంద్రం నుంచి పరిశీలిస్తున్నట్లు- చెప్పారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మండపాల నిర్వాహకులు మాకు చక్కగా సహకరిస్తున్నారు. వాహనాలన్నీ రాత్రి 11లోపు ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయని భావిస్తున్నాం. శోభాయాత్రలో డీజేలు వాడకుండా చర్యలు తీసుకున్నాం. రేపు ఉదయంలోపు నిమజ్జనాలు పూర్తవుతాయని భావిస్తున్నాం. రేపు ఆదివారం కాబట్టి ట్రాఫిక్ ఇబ్బందులు రావని భావిస్తున్నాం. రికార్డుల ప్రకారం.. ఇప్పటి వరకు 12,030 విగ్రహాలు నిమజ్జనమయ్యాయి. ఇంకా 4,500 పెద్ద విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉంది. నిమజ్జనోత్సవంలో ఈసారి ఐటీ- అప్లికేషన్‌తో పాటు- శోభాయాత్రల కవరేజ్‌కు 9 డ్రోన్లు వినియోగించాం' అని సీవీ ఆనంద్ తెలిపారు.

# రిచ్‌మండ్ విల్లాలో అద్భుతం

**- రూ.2.32 కోట్లు పలికిన గణేశ్ లడ్డూధర**



హైదరాబాద్,సెప్టెంబర్6( వెలుతురు):

నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాథుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ.1.87 కోట్లు- పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32 కోట్లు- పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ- సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటు-చేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# క్రేన్ కిందపడి విశ్రాంత ఉద్యోగి మృతి

రంగారెడ్డి,సెప్టెంబర్6( వెలుతురు):

మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ గాయత్రి నగర్‌లో విషాదం చోటు- చేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విశ్రాంత ఉద్యోగి ప్రసాద్‌బాబు (65) క్రేన్ ఢీకొని మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... డ్రైవర్ నిర్లక్ష్యంగా క్రేన్ నడపడంతో నడుచుకుంటూ వెళ్తున్న ప్రసాద్‌బాబు.. వాహనం ముందు టైరు తగిలి కిందపడిపోయాడు. ఆ తర్వాత క్రేన్ అతనిపై నుంచి తొక్కుకుంటూ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన జరిగిన వెంటనే డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న మీర్‌పేట్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# సంపాదకీయం..

# ట్రంప్‌కు పట్టిన దెయ్యం దిగివచ్చేలా చేయాలి !




ఎవరు తవ్వుకున్న గోతిలో వారే పడతారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇది బాగా సరిపోతుంది. టారిఫ్‌లు పెంచి ప్రపంచాన్ని లొంగదీసుకుందామనుకున్న ట్రంప్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బలు తాకుతున్నాయి. ఎంతగా అంటే అమెరికాను ధిక్కరించేంతగా. తొలుత చైనా గట్టిగానే ఎదిరించింది. ఇప్పుడు భారత్ కూడా మాట్లాడకుండా చెవి మెలిపెట్టింది. నీ లెక్కెంత అన్న తీరులో భారత్ చర్యలు ఉంటున్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలును అడ్డం పెట్టుకుని టారిఫ్‌లు విధించడం ద్వారా ఇప్పుడు అమెరికా ఏకాకి అయ్యింది. షాంఘై సదస్సు తరవాత ట్రంప్‌లో అసహనం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. భారత్, చైనా,రష్యాలు ఏకమయ్యాయని, భారత్‌ను దూరం చేసుకున్నానని వలపోస్తున్నాడు. ఆ వలపోత ఏదో ముందే ఉండాలి. బెదరించి టారిఫ్‌లు విధిస్తే భారత్ లొంగుతుందని అనుకున్నాడు. అందుకే భారత్ మాట్లాడకుండా సమాధానం ఇస్తోంది. రష్యానుంచి బరాబర్ ఆయిల్ కొనుగోలు చేస్తామని తేల్చింది. కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్, నిర్మలా సీతరామన్‌లు కూడా రష్యా చమురు కొనుగోళ్లను సమర్థించారు. అలాగే అమెరికా బెదిరింపు లకు తలొగ్గేది లేదని తేల్చారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్వేదంలో ఉన్నాడు. తాను అనుకున్న దానికన్నా భారత్ భిన్నంగా ఉందన్న విషయం ఇప్పుడిప్పుడే అవగతం అవుతోంది. నిజానికి భారత్ తలచుకుంటే అమెరికా దెబ్బతినడం ఖాయం. అక్కడ ఉన్న టెక్కీలు భారత్‌కు తిరిగివస్తే నష్టపోయేది అమెరికాయే. మరో విషయం ఏమంటే మొన్నటి ఎన్నికల్లో ఎన్నారైలు అంతా గంపగుత్తగా ట్రంప్‌కు ఓటేశారు. ఈ కృతజ్ఞత కూడా ట్రంప్‌కు లేకుండా పోయింది. అక్కడున్న మేథావులంతా భారతీయులే అని కూడా ట్రంప్ గుర్తించ కుండా టెక్కీలపై ఆంక్షలు విధిస్తున్నాడు. ఈ విషయం గుర్తించకుండా ట్రంప్ కర్రపెత్తనం చేయబోయారు. ప్రస్తుతం క్లిష్టమైన సమయం నడుస్తున్నది.ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అచ్చోసిన ఆంబోతులా టారిఫ్ దురాక్రమణ చేపట్టాడు. ఇలాంటి నేపథ్యంలో తియాన్‌జిన్ సమావేశం ట్రంప్ దృష్టిని ఆకర్షించింది. ఇదో రకంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా జరిగిందా అన్న రీతిలో మూడు ప్రధాన దేశాలు ఐక్యతను చాటాయి. ట్రంప్ టారిఫ్‌లపై రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా విరుచుకు పడ్డారు. ఇది ఏకపక్షమని అన్నారు. చైనా, భారత్ లాంటి దేశాలను దూరం చేసుకోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమెరికా నాయకత్వం ప్రపంచ వ్యవస్థకు మరింత వేగవంతమైన తక్షణ ప్రతిస్పందన కావాలనే హడావుడి చేస్తోంది. షాంఘై సదస్సు ఏం సాధించిందన్న దానికి ట్రంప్ అంతర్మథనం అద్దం పడుతుంది. ఈ మార్పు నిస్సందేహంగా ఒక బహుళ ధృవ ప్రపంచం అవసరాన్ని తెరపైకి తీసుకుని వచ్చింది. తియాన్‌జిన్ రేవు పట్టణం షాంఘై సహకార సమితి శిఖరాగ్ర సమావేశానికి ఘనంగా ఆతిథ్యమిచ్చింది. ఎస్.సి.వో తన పరిధిని విస్తరించుకుని ఆర్థిక సహకారం, సాంస్కృతిక సంబంధాలు, ఇంధన రంగాలను కూడా చేర్చుకుంది. 21వ శతాబ్ది సవాళ్లనూ అవకాశాలను ఎస్.సి.వో స్వీకరించిందని చెప్పడానికి సంకేతమా అన్నట్లు- చైనా ఇటీవలి కాలంలో సాధించిన ఆశ్చర్యకర పురోగమనాన్ని ప్రతిబింబించే ప్రదర్శన నిర్వహించింది. ఇండియా రష్యా నుంచి చమురు కొని ఎక్కువ లాభానికి అమ్ముకుంటున్నదనే సాకు ప్రధానంగా ముందుకు తెచ్చి భారత్, బ్రెజిల్ దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు దారుణంగా వేటు- వేశాయి. నిజానికి ట్రంప్ ఉన్మాదపూరితంగా తయారైనాడు. భారత దేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా తయారైందనీ, దాంతో వ్యాపారం చేయడమంటే కోరి ఏకపక్ష వినాశనం కొని తెచ్చుకోవడమేననీ నోరు పారేసుకున్నాడు. సైనిక ఘర్షణల విరమణలో తన పాత్రకు భారత్ తగినంత గుర్తింపునివ్వలేదని కూడా ట్రంప్ కుదేలైపోయాడు. ఆయన సహాయకులొకరైతే రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడానికి భారత్ కారణమనేంత వరకూ వెళ్లారు. ఇవన్నీ ఎంత వరకూ నిజాలో ఎవరైనా ఊహించుకోవచ్చు. ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకునే విధంగా భారత్‌ను లొంగదీసుకోవడమే ఇక్కడ అమెరికా ప్రధానోద్దేశంగా ఉంది. బహుళ ధృవ ప్రపంచ దృశ్యం, సామర్థం, సత్తా ఏమిటో తియాన్‌జిన్ చూపెట్టింది. సీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్, నరేంద్ర మోడీలు అక్కడ వుండటం సుస్థిర ప్రపంచ వ్యవస్థను నొక్కి చెప్పింది. ప్రాంతీయ, ప్రపంచ భద్రతపై ఎస్.సి.వో కేంద్రీకరించింది. ఇజ్రాయిల్, అమెరికాల సైనిక దాడులను తీవ్రంగా ఖండించింది. అవి అంతర్జాతీయ చట్టాలనూ ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘించేవిగా వున్నాయి. ఇరాన్ సార్వభౌమాధికారానికి తూట్లు పొడిచేవిగా జరిగాయని పేర్కొంది. తియాన్‌జిన్ సమావేశానికి ముందు మోడీ, జిన్‌పింగ్‌లు శిఖరాగ్ర సమావేశం జరిపినప్పుడే గాలి ఎటు- వీస్తున్నదీ స్పష్టమైపోయింది. భారత్, చైనాలు భాగస్వాము లేగానీ విరోధులు కాద న్నది ఉమ్మడి స్ఫూర్తిగా వచ్చిన ప్రధాన సందేశం. బహుళ ధృవ ప్రపంచం, వాణిజ్య స్వేచ్ఛను ప్రముఖంగా చెబుతూ న్యాయమైన, సహేతుకమైన పరస్పర అంగీకార యోగ్యమైన పరిష్కారాలను కనుగొనాలని ఈ రెండు దేశాలు అవగాహనకు వచ్చాయి. విదేశాంగ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొన్నట్టుగా ప్రపంచ వాణిజ్య సుస్థిరత సాధించడంలో ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల పాత్రను ప్రస్తావించాయి. విధానపరమైన స్వీయ నిర్ణయాధికారాన్ని ఇరు దేశాలు పాటిస్తాయి. ఉమ్మడి ప్రయోజనాలు కాపాడుకునే దిశలో బహుముఖ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని సీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. మొత్తం భారత్, చైనా సంబంధాలను సరిహద్దు సమస్యను బట్టి మాత్రమే నిర్ణయించరాదని కూడా ఆయన చెప్పారు. ఈ క్రమంలో విశాల భౌగోళిక దృష్టితో భారతదేశ ప్రయోజనాలను ట్రంప్ చూడటం లేదని తేలిపోయింది. ఆసియాలో బలాబలాల సమతుల్యతకు సంబంధించి భారత దేశం విలువేమిటో ఆయనకు తెలియలేదని అర్థమై పోయింది. భారత అమెరికా సంబంధాలను గమనిస్తున్న వారికి మాత్రం ఇది పెద్ద ఆశ్చర్యం కలిగించదు. ఇది ఎప్పుడో జరగవలసి వున్నదే. ఆపరేషన్ సిందూర్ తర్వాత ..కాల్పుల విరమణకు తానే కారణమంటూ ఉన్మాద పూరితంగా ట్రంప్ ఏకపక్షంగా చెప్పుకోవడం చూసినప్పుడే ట్రంప్ టెంపరితనం ప్రపంచానికి అర్థం అయ్యింది. ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటకట్టి చూడటం కూడా ట్రంప్ కుంచిత త్వానికి పరాకాష్టగా చూడాలి. అమెరికాతో వాణిజ్యంలో దానిపై ఆధారపడటా న్ని వదులుకోవడం వల్ల కలిగే పెద్ద దెబ్బను తట్టుకోవడానికి భారత్ సిద్ధం కావాలి. స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి. మనం అమెరి కాపై ఆధారపడకుండా అవసరమైన మేర బతక దం నేర్చుకుంటే ట్రంప్‌కు పట్టిన దయ్యం దిగివస్తుంది.



# విశాఖలో గాజు వంతెన రెడీ దేశంలోనే అతిపెద్దది...!!

విశాఖ మంచి టూరిస్టు ప్లేస్. అందమైన బీచ్‌లు, అలరించే ప్రకృతి విశాఖ సొంతం. ఐతే ఇప్పుడు మరో అద్భుతమైన ప్రాజెక్టు విశాఖలో రెడీ అయింది. విశాఖ కైలాసగిరిలో గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. త్వరలోనే ఈ గ్లాస్ బ్రిడ్జిని సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

భారతదేశంలోనే అతిపొడవైన 55 మీటర్ల గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జ్ కైలాసగిరి హిల్‌టాప్ పార్క్‌లో రెడీ అయింది. ఈ కాంటిలీవర్ గ్లాస్ బ్రిడ్జ్, రూ. 7 కోట్ల వ్యయంతో సముద్ర తీరం తో పాటు విశాఖ నగర అందాలను ఇక్కడి నుంచి చూసి అనుభూతి పొందొచ్చు. ఈ బ్రిడ్జ్, సాహస ప్రియులు , ప్రకృతి ఔత్సాహికులకు ఒక అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది.

కైలాసగిరి విశాఖపట్నంలోని అత్యంత ప్రసిద్ధ పర్యాటక స్థలాలలో ఒకటి. 360 అడుగుల ఎత్తులో ఉంది. ఈ హిల్‌టాప్ పార్క్, 380 ఎకరాల విస్తీర్ణంలో శివ-పార్వతి విగ్రహాలు, రోప్‌వే, టాయ్ ట్రైన్, టైటానిక్ వ్యూపాయింట్ వంటి ఆకర్షణలతో సందర్శకులను ఆకట్టుకుంటుంది. ఈ కొత్త గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జ్, టైటానిక్ వ్యూపాయింట్ సమీపంలో రెడీ అయింది.

55 మీటర్ల పొడవుతో, ఈ గ్లాస్ స్కైవాక్ బ్రిడ్జ్ భారతదేశంలోని అతిపొడవైన కాంటిలీవర్ గ్లాస్ బ్రిడ్జ్‌గా రికార్డు సృష్టించనుంది. కేరళలోని వగమోన్ గ్లాస్ బ్రిడ్జ్ 40 మీటర్లు ఉంటుంది. ఈ బ్రిడ్జ్, కింది నుంచి ఎటువంటి సపోర్ట్ లేకుండా ఉంటుంది. సందర్శకులకు గాలిలో తేలియాడే అనుభూతిని ఇస్తుంది. నిర్మాణం 2024 అక్టోబర్‌లో ప్రారంభమైంది. ఈ బ్రిడ్జ్ మీదకు ఒకేసారి 40 మంది వరకు సందర్శకులు వెళ్లవచ్చు.

ఈ ప్రాజెక్ట్ విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (VMRDA), RJ అడ్వెంచర్స్ మధ్య పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం కింద అభివృద్ధి చేశారు. VMRDA టికెట్ అమ్మకాల నుంచి 40 శాతం ఆదాయాన్ని వాటాగా పొందుతుంది. ఈ మోడల్, ప్రభుత్వ ఖర్చు లేకుండా టూరిజం అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

# సబ్కా సాథ్ - సబ్కా వికాస్ అనే ముసుగులో అసమానతల పెరుగుదల”

కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టి పదకొండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా బీజేపీ నేతలు దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందని, పేదరికం తగ్గిందని, జీడీపీ పెరిగిందని ఘనంగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఈ అభివృద్ధి వాస్తవంగా ఎవరిది? ప్రజలదా? లేక కార్పొరేట్లదా? ప్రతి సంవత్సరం ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసే బిలియనీర్ల జాబితా పరిశీలిస్తే, ఈ అభివృద్ధి అసలు ముఖం బయటపడుతుంది. 2014లో భారత్‌లో బిలియనీర్లు 70 మంది ఉన్నారు. కానీ 2025 నాటికి వారి సంఖ్య మూడు రెట్లు పెరిగి 205కి చేరింది. బిలియనీర్ల సంపద 206 బిలియన్ డాలర్ల నుండి 941 బిలియన్ డాలర్లకు దూసుకెళ్లింది. అంటే దేశ జీడీపీ రెండింతలు పెరిగిన తరుణంలో, బిలియనీర్ల సంపద నాలుగు రెట్లు పెరగడం వెనక ఉన్న అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మిలియనీర్ల సంఖ్య 2.5 లక్షల నుండి 7.96 లక్షలకు పెరిగింది. అంటే సంపన్నులు ఇంకా సంపన్నులవుతుండగా, మధ్యతరగతి, పేదవర్గాలు నష్టాలను ఎదుర్కొంటున్నాయి. పన్ను మినహాయింపులు, బ్యాంకు రుణాల రద్దు, ప్రోత్సాహకాలు వంటి విధానాలు వలన కార్పొరేట్ ధనవంతుల సంపద పెరిగింది. ఫోర్బ్స్, ఓక్స్ఫామ్ వంటి సంస్థల నివేదికల ప్రకారం దేశ సంపదలో సగానికి పైగా సుమారు 51 శాతం ఒక్క శాతం మంది చేతుల్లోనే ఉంది. మిగిలిన 99 శాతం ప్రజలు మిగిలిన సంపదతోనే బ్రతకాల్సిన పరిస్థితి.ఇది “సబ్కా సాథ్, సబ్కా వికాస్” అనే నినాదాన్ని ముసుగుగా పెట్టుకుని కార్పొరేట్లకు మాత్రమే అభివృద్ధిని పరిమితం చేసిన మోడీ మోడల్ అభివృద్ధి. ఇది ప్రజల అభివృద్ధి కాదు. సామాన్యుడి జీవితంలో మార్పు లేదు. వ్యయభారాలు పెరిగాయి. విద్య, వైద్య రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులు తగ్గాయి. ఉద్యోగ అవకాశాలు తగ్గాయి.ఈ పార్థక్యాభివృద్ధిని ప్రశ్నించాల్సిన సమయం ఇది. అభివృద్ధి అన్నదీ ప్రజల మెరుగైన జీవన ప్రమాణాలతో కొలవాలి. కేవలం కొన్ని కార్పొరేట్ కంపెనీలు వృద్ధి చెందడాన్ని దేశ వృద్ధిగా చూడడం నిజానికి ఆర్థిక న్యాయానికి విరుద్ధం.గతంలో ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పేదరికం 5.3 శాతానికి తగ్గింది. మరోవైపు సరైన తిండి లేక 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. పేదరికం తగ్గితే, తిండి లేనివారు ఎలా పెరిగారు? అత్యంత పేదరిక దేశాల్లో రోజుకు 2.15 డాలర్లు (రూ.179.30) లోపు ఆదాయం వచ్చిన వారు పేదలు. మనలాంటి దేశాల్లో రోజుకు 3.15 డాలర్లు (రూ.262) ఆదాయం లేనివారు పేదలు. ఇది ప్రపంచ బ్యాంకు లెక్క భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ.137, పట్టణాల్లోరూ.233 మాత్రమే సంపాదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం చేసిన గృహ వినియోగదారుల సర్వే (హెచ్.సి.పి.ఎస్) తేల్చింది. అత్యంత పేద దేశాలలో కన్నా మన దేశంలో గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న వారి సంపాదన తక్కువ. ఈ లెక్కన గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న 61 శాతం మంది పేదలే. పట్టణాల్లో 3.15 డాలర్లు కన్నా తక్కువ సంపాదిస్తున్న వారందరూ పేదలే. కాబట్టి పేదరికం తగ్గిందని ప్రపంచ బ్యాంకు చెప్పిన లెక్క తప్పు.పేదరికం మూలంగా 52.6 శాతం మంది బాలలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం వంటి ఏదో ఒక రకమైన సమస్యతో బాధపడుతున్నారని కుటుంబ ఆరోగ్య సర్వే చెప్పింది. 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారని ఇప్పుడు గణాంక శాఖ చెప్పింది. అందుకే కేంద్ర ప్రభుత్వం పౌర సరఫరాల ద్వారా 81.30 కోట్ల మందికి 2028 వరకు ఉచితంగా ఐదు కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. ఈ 11 ఏళ్లలో కార్మికుల వేతనాలు 0.1 నుండి 1.1 శాతం మధ్య పెరిగాయి. అది కూడా గ్రామీణ ప్రాంతాల్లోనే. నిత్యవసరాల ధరలు మాత్రం 63 శాతం, విద్య, వైద్యం, ఇతర ధరలు 180 శాతం పెరిగాయనివినియోగదారుల ధరల సూచిక చెప్పింది. ఈ పదకొండేళ్లలో కార్మికుల వేతనాలు పెరగలేదు. నిజవేతనాలు తగ్గాయి. ధరలు పెరిగాయి. మరి పేదరికం ఎలా తగ్గింది? ఈ వాస్తవాలను వదిలేసి నీతి ఆయోగ్ పేదరికం తగ్గిందని చెప్పింది. దానినే ప్రపంచబ్యాంకు వల్లె వేసింది. పై వాస్తవాలను పరిగణించకుండా పేదరికం తగ్గిందని ప్రచారం చేయడం మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం.

## మోడీ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు చెవిలో పువ్వులు..

2014లో ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు, యువతలో ఆశలు గుప్పుమన్నాయి. “ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తాం” అనే మోడీ మాటలు యువ హృదయాల్లో విశ్వాసం నింపాయి. కానీ 11 సంవత్సరాల పాలనలో ఆ హామీ ఎక్కడా కనబడలేదు. ఉద్యోగ కల్పన విషయంలో మోడీ ప్రభుత్వం చేసిన పనితీరు పరిశీలిస్తే, అది ద్రోహానికి సమానం అనిపించకమానదు. ఇక2014 నుంచి 2022 మధ్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు 22.03 కోట్ల మంది నిరుద్యోగులు (యు.పి.ఎస్.సి, ఐ.బి.పి.ఎస్ వంటి సంస్థలు ప్రకటించిన ఖాళీ పోస్టులకు) దరఖాస్తు చేశారు. వారిలో 7,22,311 (కేవలం 0.3 శాతం) మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖాళీ పోస్టులే 9.64 లక్షలు. అంటే 11 సంవత్సరాలలో ఇచ్చిన ఉద్యోగాల కన్నా నింపకుండా మిగుల్చుకున్న ఉద్యోగాలే ఎక్కువ. పహల్గాం సమయంలో అవసరమైన సైనికులు మన దగ్గర లేరని, లక్ష పోస్టులు ఖాళీగా ఉన్నాయని మాజీ సైనిక అధికారులు ఆందోళన చెందినవిషయం మనకు తెలుసు. రైల్వేలో 3.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐఐటి, ఐఐఎం, ఐఐఐటి, ఎన్‌ఐటి వంటి ప్రసిద్ధ విద్యాసంస్థల్లో 56.18 శాతం బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల్లో 2014లో 17.3 లక్షల ఉద్యోగులు ఉంటే 2024 నాటికి 14.6 లక్షలకు కుందించబడ్డారు. బ్యాంకుల్లో లక్ష ఉద్యోగాలు ఖాళీ. లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువతను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నది.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం యూపీఎస్సీ, ఐబీపీఎస్ వంటి పరీక్షలకు దరఖాస్తు చేసిన నిరుద్యోగుల సంఖ్య 22.03 కోట్లు. కానీ ఆ సంఖ్యలో కేవలం 7.22 లక్షల మందికి మాత్రమే ఉద్యోగాలు లభించాయి. అంటే దరఖాస్తు చేసినవారిలో 0.3 శాతం మందికే ఉద్యోగం దక్కినట్టు. ఇది అత్యంత దయనీయమైన గణాంకం.మరోవైపు, 2023 నాటికే కేంద్రం ఖాళీగా ఉంచిన పోస్టుల సంఖ్య 9.64 లక్షలు. అంటే గత 11 ఏళ్లలో ఇచ్చిన ఉద్యోగాల కన్నా ఇప్పుడు నింపకుండా వదిలిన పోస్టులే ఎక్కువగా ఉన్నాయి. ఇది మోడీ ప్రభుత్వ నిరుద్యోగ వ్యతిరేక ధోరణికి నిదర్శనం.రైల్వే శాఖలో 3.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అఫీషియల్ గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఒక దేశంలోని అతిపెద్ద సాధారణ వేతన ఉద్యోగాలు కల్పించే విభాగం కావడం గమనార్హం.ఐఐటీ, ఐఐఎం, ఎన్‌ఐటీ, ట్రిపుల్‌ఐటీ వంటి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో 56.18 శాతం బోధనా, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జ్ఞాన సముపార్జన కేంద్రాలలో ఉద్యోగాలను నింపకపోవడం భవిష్యత్ తరం విద్యపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది.కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ యూనిట్లలో 2014లో 17.3 లక్షల ఉద్యోగాలు ఉండగా, 2024 నాటికి అవి 14.6 లక్షలకు తగ్గించబడ్డాయి. అంటే సుమారు 2.7 లక్షల ఉద్యోగాలను ప్రభుత్వం చొరబాటుగా తొలగించినట్టే. ఇది ఉద్యోగ సంక్షోభాన్ని మరింత తీవ్రమైనదిగా చేస్తుంది.బ్యాంకింగ్ రంగంలో కూడా పరిస్థితి భిన్నంగా లేదు. లక్షకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ప్రత్యేకంగా రూరల్ బ్యాంకులు, పోస్టాఫీస్ బ్యాంకింగ్ సేవలు విస్తరించాల్సిన సమయంలో, ఉద్యోగాల్ని నింపకుండా వదిలేయడం ప్రజలకు నష్టంగా మారుతోంది.ఈ వాస్తవాలన్నింటి నేపథ్యంలో ఒక స్పష్టమైన సందేశం బయటకు వస్తోంది ు మోడీ ప్రభుత్వం నిరుద్యోగ యువతను వంచిస్తోంది. హామీలిచ్చి, ఉద్యోగాల కల్పన వాగ్దానాలు చేసి, చివరికి ఖాళీగా ఉన్న లక్షల ఉద్యోగాలను కూడా నింపకుండా యువత భవిష్యత్తును అంధకారంలో నెట్టేసింది. ఇక బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేస్తూ వచ్చింది. కానీ ఆ వాగ్దానాలలో చాలావరకు నెరవేరక పోవడం, సామాన్యులకే న్యాయం జరగకపోవడం వల్ల దేశానికి అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిష్టకు బాదకం కలుగుతోంది. అతి ముఖ్యమైన అంతర్జాతీయ ర్యాంకులైన “ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్”, “హంగర్ ఇండెక్స్”, “డెమోక్రసీ ఇండెక్స్”, “హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్” మొదలైన వాటిలో భారత్ స్థానం రోజురోజుకీ దిగజారుతోంది. ఇది ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది.వాస్తవ పరిస్థితులు మిగిలిపోతే, ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రం ప్రజలను మోసగించడానికి అబద్ధపు ప్రచారాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తూ కాలం వెళ్లదీస్తోంది. ‘సబ్కా సాథ్, సబ్కా వికాస్’ అనే నినాదంతో ముందుకొచ్చిన ఈ ప్రభుత్వం బడుగు ప్రజలకు దూరంగా మారింది. ముస్లింలపై అన్యాయాలు పెరగడం, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులు మరింత క్షీణించడం చూసే ఉంటాం. గోరక్షణ పేరుతో దాడులు, ఎన్నికల సమయంలో పర్యాయవాచిగా మతాలను కేంద్రంగా పెట్టిన ప్రచారం ,ఇవన్నీ మత అసహనానికి మూలాలు.ఇక ఆకలితో అలమటించే పేద ప్రజల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వ పథకాలు పేపర్లకే పరిమితమయ్యాయి. వ్యవసాయ రంగానికి మద్దతు లేనంతగా లేకపోవడం, ఎంఎస్‌పీపై స్పష్టత లేకపోవడం, ధరల నియంత్రణలేదని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కార్మికులు కార్మిక హక్కులు కోల్పోతున్నారు. దేశంలో నిరుద్యోగిత 45 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా పెరిగింది. యువత ఆశలన్నీ చిగురించక ముందే చితికిపోతున్నాయి. ఇలాంటి సమయంలో దేశ ప్రజలుప్రత్యేకించి మైనారిటీలు, నిరుద్యోగ యువత, కర్షక, కార్మిక వర్గాలు, దళితులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఐక్యంగా ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. మతం, కులం, భాష పేర్లతో మన మధ్య చిచ్చులు పెట్టే ప్రయత్నాలను గుర్తించాలి. సమాజంలోని వాస్తవ సమస్యలపై ప్రశ్నించాలి. ప్రభుత్వాలను ప్రజల అవసరాలకు లోబడి పని చేయేలా చేస్తేనే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుంది. లేకపోతే అబద్ధాలతో నడిచే పాలనలో దేశ భవితవ్యం ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రజల ఐక్యత, నైతికతతో కూడిన పోరాటమే మార్గం. దోపిడీ పాలనను ఎదిరించేందుకు ఇది అనువైన సమయం.

మన్నారం నాగరాజు



## సిద్ధగోని లక్ష్మమ్మ దశదినకర్మ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 6:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గౌడ సంఘం నాయకుడు సిద్దగోని రమేష్ గౌడ్ తల్లి దశదినకర్మ కార్యక్రమం ఆరుట్ల అక్షయ పంక్షన్ హాలో జరిగింది ఈకార్యక్రమంలో ఆరుట్ల గౌడసంఘం అధ్యక్షుడు తంగడిపల్లి నరేందర్ గౌడ్ ఉపాధ్యక్షుడు సుంకరి ప్రవీణ్ గౌడ్ సిద్దగోని లక్ష్మమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం లక్ష్మమ్మ కుటుంబసభ్యులను ఓదార్చారు ఈకార్యక్రమంలో గౌడసంఘం నాయకులు పాండాల యాదయ్యగౌడ్ డైరెక్టర్లు అంతటి రాజు గౌడ్ చెరుకు నరసింహగౌడ్ మాధగోని జంగయ్యగౌడ్ అంతటి చంద్రమౌళి మారగోని మాసయ్య గౌడ్ అంతటి సురేష్ గౌడ్, కొత్తపల్లి మహేందర్ గౌడ్ మాడుగుల శంకరయ్యగౌడ్ పాండాల జంగయ్యగౌడ్ గడ్డం సత్తయ్య గౌడ్ ముద్దం శంకరయ్య గౌడ్ మద్దెల రాజు గౌడ్ అంతటి దశరథగౌడ్ ఓరిగంటి శ్రీనివాస్ గౌడ్అంతటి శ్రీనివాస్ బత్తుల ఎల్లయ్య పాండాల సత్యనారాయణ సుంకరి మదారిగౌడ్, నాయకులు కొంగర వెంకట్రెడ్డి అడేపు రమేష్ మాడపాకుల యాదగిరి పాల్గొన్నారు

## నవరాత్రుల పూజలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య

**- ఎంఎస్ఎఫ్ రాష్ట కార్యదర్శి వెంపటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**



**వెలుతురు, హైదరాబాద్ సెప్టెంబర్ 06 :**
ఉస్మానియా యూనివర్సిటీ పీజీ లా కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థుల ఆహ్వానం మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య గణ నాథుని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంఎస్ఎఫ్ రాష్ట కార్యదర్శి వెంపటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండపం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాని ప్రారం భించి, భక్తులకు వడ్డించారు. ఈ సంద ర్భంగా మండప నిర్వాహకులు ఆర్ కృష్ణయ్యను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అందరికీ విఘ్నాలు తొలగి సుఖ సంతోషా లతో ఉండాలన్నారు. తొమ్మిది రోజులపా టు పూజలు అందుకున్న గణేష్ ని విద్యా ర్థులు... దప్పుచప్పుల మధ్య ల్యాండ్ స్కేప్ చెరువుకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయ కులు గడ్డం స్వామి, వంశీ, లక్ష్మీ నారా యణ, నీలేష్. సందీప్, ప్రేమ్ పలువురు విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## ఇనుగాల వెంకట్రాంరెడ్డికి ఏరుకొండ రవీందర్ పుట్టినరోజు శుభాకాంక్షలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 06:**



వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ఆత్మకూరు మాజీ సొసైటీ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రవీందర్ స్వయంగా హైదరాబాద్‌లోని వెంకట్రాంరెడ్డి నివాసానికి వెళ్లి పూలమాల వేసి, శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, "ఆత్మకూరు ప్రాంతానికి ఢిల్లీ స్థాయిలో గుర్తింపు రావడానికి మీరు చేసిన కృషి అపారమైనది. మా ఊరి గౌరవం, ప్రతిష్టను దేశస్థాయిలో నిలబెట్టిన వ్యక్తి మీరు. ఆత్మకూరు సొసైటీ తరఫున, గ్రామ ప్రజల తరఫున మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని పేర్కొన్నారు. ఇనుగాల వెంకట్రాంరెడ్డి నాయకత్వం, కృషి, ప్రజల పట్ల చూపుతున్న సేవాస్ఫూర్తిని ఎల్లప్పుడూ ఆదర్శంగా తీసుకోవాలని రవీందర్ తెలిపారు.

## అనారోగ్యానికి గురైన ఏర్పుల కృష్ణకు 5వేలరూపాయలు ఆర్థికసహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారగోని మాసయ్యగౌడ్



**మంచాల వెలుతురు సెప్టెంబర్ 6:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన ఏర్పుల కృష్ణ గత కొన్నిరోజుల క్రితం గొంతు ఆపరేషన్ చేయించుకొని అనారోగ్యానికి గురై ఏపనిచేసుకోలేని స్థితిలో ఉన్న ఏర్పుల కృష్ణకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి సేవాభావం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారగోని మాసయ్యగౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవ్వరైనా నిరుపేదలు ఆపదలో ఉంటే నా దృష్టికి వాస్తే నాకు తోచిన సహాయం చేస్తాను అని అన్నారు, ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ అష్రఫ్, దసరమోని భాస్కర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయం కోసం పోరాడడమే బైరు మల్లయ్య కి నిజమైన నివాళి కేజీకేపస్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 06:**
ఆర్థిక,రాజకీయ,సామాజిక, సాంస్కృతిక రంగాలలో సమానత్వం సాధించడమే సామాజిక న్యాయమని అందుకు పోరాటమే మార్గమని మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. శనివారం రోజున స్వాతంత్ర్య సమరయోధులు, కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బైరు మల్లయ్య గారి 5 వ వర్ధంతి సభ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దీనికి ముఖ్య అతిథులుగా చెరుపల్లి సీతారాములు హాజరై మాట్లాడారు. మల్లయ్య గారితో తనకు ఎంతో అనుబంధం ఉందని, కల్లుగీత కార్మికుల హక్కుల పరిష్కారం కోసం పరితపించే వారన్నారు. గ్రామాలకు వెళ్లి వారిని చైతన్య పరచడంలో ఎంతో కృషి చేశారన్నారు. దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి కష్టజీవుల తరపున నిలబడ్డారని, స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారని కొనియాడారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇంకా ఆర్థిక, రాజకీయ, సామాజిక న్యాయం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లౌకిక, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడటమే




వారికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. టీపిఎస్కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కొత్త వారికి పెన్షన్ అమలు చేయాలని, నందనములోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని అన్నారు. లేనిపక్షంలో గీత కార్మికులు పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో గౌడ సంఘం సీనియర్ నాయకులు చింతల మల్లేశం గౌడ్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. ఆశయ్య, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, పొన్నం రాజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కప్పల లింగం గౌడ్, అంబాల శ్రీనివాస్ గౌడ్, బబ్బూరి వేణుగోపాల్ గౌడ్, రోడ్డ లలిత గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పెంపు సాధనకై సెప్టెంబర్ 8న కలెక్టరేట్ ముట్టడిస్తాం

**- విహెచ్ పిఎస్ రాష్ట అధ్యక్షుడు కాళ్ల జంగయ్య**

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 6:**
మంచాల మండలంల కేంద్రంలోఎస్సీ కమ్యూనిటీ హాల్ లో వికలాంగులు మరియు చేయూత పింఛన్ దారుల సమావేశం విహెచ్ పిఎస్ గ్రామశాఖ అధ్యక్షులు అశ్వాల బాలరాజ్ అధ్యక్షతన జరిగింది ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా విహెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చినవాగ్దానం మేరకు వికలాంగులకు 6000 వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలు చేనేత, గీత కార్మికులకు 4000 పింఛన్లు పెంచుతామని చెప్పి 20నెలలు గడుస్తున్న నేటికీ పెంచలేదని అన్నారు కొత్త పింఛన్లు ఇప్పటి వరకు ఐదుసంవత్సరాల నుంచి ఇవ్వలేదంటే ఈప్రభుత్వాలకు ఆసరా పింఛన్ దారుల మీద ఎంత ప్రేమ ఉందో ప్రజలు గమనించాలని గుర్తుచేశారు పింఛన్ల కోసం నాటి నుండి నేటి వరకు పింఛన్ల దారుల పక్షాన పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ గారె అని గుర్తు చేశారు. పెన్షన్ల పెంపుకోసం సెప్టెంబర్ 8న సోమవారం రోజున కలెక్టరేట్ ముందు జరిగే ముట్టడి కార్యక్రమానికి అధిక



సంఖ్యలో పింఛన్ దారులు పాల్గొనాలని తెలిపారు ఈకార్యక్రమంలో విహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య విహెచ్ పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ కందుకూరి నాగరాజు ఎమ్మార్పీఎస్ మంచాల మండల అధ్యక్షులు పల్లాటి సుధాకర్ మాదిగ విహెచ్ పిఎస్ మంచాల మండలం అధ్యక్షులు దానయ్యామండల మహిళా అధ్యక్షురాలు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నీరో మౌంటెన్ మినరల్ వాటర్ బాటిలను విఘ్నేశ్వరుడి సమక్షంలో ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ

**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ ప్రాంతంలో టీం ఐక్యత సభ్యులు క్రాంతి వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద భక్తి శ్రద్ధలతో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ అరికెపూడి గాంధీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రామారావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఉప్పల ఏకాంత్ గౌడ్, నాయినేనీ చంద్రకాంత్ లు పాల్గొన్నారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని, అన్నదానాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా యువకుడు సూర్య నూతనంగా ప్రారంభించిన నీరో



మౌంటెన్ మినరల్ వాటర్ బాటిలను విఘ్నేశ్వరుడి సమక్షంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, "సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేతులు కలిపి పనిచేయాలి. సేవా కార్యక్రమాలు ప్రజల్లో సౌభ్రాతృత్వాన్ని పెంచుతాయి" అని పేర్కొన్నారు .

## వ్యాపారంగంలో పెట్టుబడులకు దుబాయ్ భూతల స్వర్గం

**- నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**
ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో దుబాయ్ నగర నిర్మాణాన్ని



మార్గదర్శిగా తీసుకుంటాం అని నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. శనివారం హైటెక్ సిటీలోని అవాసా హోటల్ లో అమాజా రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రసిద్ధ రాజకీయ జ్యోతిష్యశాస్త్రవేత్త, మిత్రుడు డా. వినీత్ భట్ ఆహ్వానం మేరకు ఆయన హాజరై ప్రతిష్టాత్మక దుబాయ్ ప్రాపర్టీ ఈవెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణ రంగంలో హైదరాబాద్ వాసులు ఇప్పుడు దుబాయి లో కూడా పెట్టుబడులు పెట్టొచ్చు అని నిర్మాణరంగంలో రిజిస్ట్రేషన్ లు కూడా ప్రారంభం అయ్యాయని, ప్రపంచానికి నిర్మాణ రంగంలో తలమానికం దుబాయ్ ఉందని, నిర్మాణరంగంలో హైదరాబాద్ కూడా దుబాయ్ తో పోటీపడుతున్నారు. వ్యాపార, నిర్మాణరంగంలో నూతన ఒరవడిలో సృష్టించడంలో దుబాయ్ ముందుంది అన్నారు. ఎగ్జిబిటర్లను కలుసుకొని దుబాయ్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్న అవకాశాలు, తాజా గోల్డెన్ వీసా విధానాలు తెలంగాణ, దుబాయ్ రియల్ ఎస్టేట్ రంగాల పరస్పర అభివృద్ధి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమాజా దుబాయ్ ప్రాపర్టీ షో సభ్యులు, జాయెద్ అలీ, సుల్తాన్, మహమ్మద్ అబ్దుల్లా, నౌర్సినే కెబికయే, ఆయా దెర్రాడ్జ్, అబ్దుల్ మజీద్ తెక్కట్, అబాంబ్ యూస్సేఫ్, అమిన్ ఇబ్రహీం, అనిల్ కుమార్ నాయుడు సుంకర, శ్రీరంగం అర్బన్ సిఎఫ్ఓ పులి నాగరాజు, అంబటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గత 10సంవత్సరాలుగా వినాయక శోభాయాత్రలో అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న అల్లా కుటుంబం



**బషీర్ బాగ్ వెలుతురు 6 సెప్టెంబర్:**
గణేష్ నిమార్జన శోభయాత్రకు వచ్చే భక్తులకు అన్నప్రసాదా కార్యక్రమాలు నగరంలో అడుగడుగునా కొనసాగాయి. ఈమేరకు శనివారం గోషామహల్ లోని బిజెపి సీనియర్ నేత అల్లా పురుషోత్తం రావు నేతృత్వంలో తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నప్రసాదం నిర్వహించారు. ఈసందర్భం గా అల్లా పురుషోత్తం మాట్లాడుతూ... గత 10సంవత్సరా లుగా తన తల్లిదండ్రుల స్ఫూర్తితో ప్రతి సంవత్సరం వేలాది మందికి అన్నప్రసాదం పంపిణీ కొనసాగిస్తున్నామన్నారు. శోభాయాత్రకు నగరం నలువైపులా భక్తులు పెద్దఎతున్న తరలి వచ్చే వారికి ఈ అన్నప్రసాదం సహాయపడుతుందని, తన కుటుంబ సభ్యులు అందరూ ఈ సేవాకార్యక్రమంలో పాల్గొని ఆ గణనాదుని కృపకు పాత్రులవుతారని, ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వకాహించడం తనకి ఎంతో తృప్తిని ఇస్తదని,సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అద్భుతఃరెస్టారెంట్ అదుర్స్..!

**- అవార్డు అందుకున్న సైరెడ్డి అనీల్ రెడ్డి.**




**మేడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 06:**
అద్భుతఃరెస్టారెంట్,రుచి,యాంబియాన్స్ ఆత్మీయత కలయిక! మంచి ఫుడ్,మంచి రుచి,కోరినట్టుగానే టిఫిన్స్, ఫాస్ట్‌ఫుడ్, చాయ్ అన్నీ ఇక్కడ సిద్ధం.హైదరాబాద్ కాంక్రీట్ జంగిల్ మధ్యలోనే ఒక విలేజ్ లుక్, చల్లటి గాలి,క్లిన్ అండ్ గ్రీన్ వాతావరణంలో మీ కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది అద్భుతఃరెస్టారెంట్.ఆహారంలో క్వాలిటీ,రుచి,క్వాంటిటీలోనూ అగ్రగామిగా నిలిచే ఈ రెస్టారెంట్,రుచికరంగా వంట వడ్డించడంలో మేటి.ముఖ్యంగా ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వంటకాలు,అందుబాటు ధరల్లో లభించడం ప్రత్యేకత.పెద్ద పెద్ద రెస్టారెంట్లకు సరితూగే రుచి, క్వాలిటీ ఇక్కడ లభిస్తుంది.విలేజ్ వాతావరణం, స్నేహపూర్వక ఆతిథ్యం,హెల్తీ ఫుడ్ ఇక్కడ ప్రత్యేకం.అందుకే ఈ రెస్టారెంట్‌ను అద్భుతమంటారు ఐటీ ఉద్యోగులు. అద్భుతఃరెస్టారెంట్ నిర్వహకులు సైరెడ్డి అనిల్ రెడ్డి,అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి హైదరాబాద్ ఫుడ్స్‌లో కొత్తదనాన్ని ఇక్కడ అందిస్తున్నారు.

## కులమతాలకు అతీతంగా పండుగలు చేసుకోవడం గర్వకారణం

**- పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి**



**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**
కులమతాలకు అతీతంగా పండుగలు చేసుకోవడం గర్వకారణంగా ఉందని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బస్తీలోని 10వ రోడ్ లోని బి బ్లాక్ లో నెక్సజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన వేడుకల్లో భాగంగా నవరాత్రులు పూజించబడిన లడ్డు వేలం పాటలో కులమతాలకు అతీతంగా అన్సర్ కుటుంబ సభ్యులు 1,10,000/-(ఒక లక్ష పదివేల రూపాయలకు) లడ్డును కైవసం చేసుకుని ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో డి. నాగేందర్, రవి, అఖిల్, చింటూ, సుమన్, సాయికిరణ్ రెడ్డి , స్థానిక నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు టీవీ5 రిపోర్టర్ సిటీ కేబుల్ దండ భాస్కర్ ఆకాల మరణం తీరని లోటు.

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు సెప్టెంబర్ 06:**
అందరితో ప్రేమగా ఆత్మీయంగా ఉండే మంచి మనిషి మంచితనానికి మారు పేరు టీవీ5 రిపోర్టర్ సిటీ కేబుల్ భాస్కర్ గా మిర్యాలగూడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరికి సుపరిచితుడైన దండ భాస్కర్ గుండెపోటుతో అకాల మరణం తీరని లోటని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఆయన భౌతిక గాయనికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.గత 25 సంవత్సరాలుగా మిర్యాలగూడ లోకల్ ఛానల్ లో ఆయన గొంతు వినని వారు అంటూ ఉండరని ఇగ ప్రస్తుతం ఆ గొంతు మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన ఆకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకం మిగిల్చిందినీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినీ తెలియజేస్తూ భాస్కర్ అన్న ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ బంటు వెంకటేశ్వర్లు శ్రీనివాస్ వంశీ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

## అందరికీ న్యాయం అందుబాటులో ఉంటుంది.

**- లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి**

**- రామన్నపేట కోర్టు జడ్జి లు జి.సబిత, ఎస్.శిరీష**




**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 06**
ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉంటుందని రామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మరియు అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జిలు అన్నారు. రామన్నపేట కోర్టు ప్రాంగణంలో ఈ నెల 13 న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీసాధ్యమగిన అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు, ఎక్సైజ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు ,కోర్టు వద్దకు రాకుండా ఉన్న బ్యాంకు, బీట్ ఫండ్, టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉన్నదని అన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా న్యాయస్థాన పరిష్కారంతో అన్ని తేలిక, త్వరిత తీర్పును అందించబడునని పార్టీలు, న్యాయవాదులు, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తగు సహకారం అందించగలరని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మహేష్ అంత్యక్రియలో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 06**
వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి అంత్యక్రియలు గ్రామంలో సాయంత్రం జరుగగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పాల్గొని మృతదేహానికి పూలమాల లేసి నివాళు లర్పించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించి 25,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి 10,000 ఆర్థిక సహాయం చేశారు. కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వీరి వెంట ఇడం శ్రీనివాస్, పున్న వెంకటేశం, ఎడ్ల నరేందర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చనిపోయిన ఫోటోగ్రాఫర్ నకరేకంటి మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 06**



వెల్లంకిలో ఫోటోగ్రాఫర్ నకిరేకంటి మహేష్ రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి ఆయన అంత్యక్రియలను జరిపారు. ఆ సమయంలో వారి కుటుంబానికి తక్షణ సాయంగా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి రూ.25 వేలు అందజేశారు. అదేవిధంగా మిత్రుడు ఎడ్ల నరేందర్ రెడ్డి రూ.10 వేలు, ఇడెం శ్రీనివాస్ రూ.5,016, ఆది జాంబవ యువజన సంఘం తరపున రూ.3 వేలు అందించారు. మృతుడి కుటుంబంలో ఏడాదిన్నరలో ఇద్దరు అన్నదమ్ములు చనిపోవడం గ్రామస్థులను తీవ్రంగా కలిచివేసింది.

## రైతాంగానికి సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి.

**- సిపిఎం**

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 06**
మండలంలో రైతాంగానికి సరిపడా సకాలంలో యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో గత 20 రోజులుగా యూరియా సకాలంలో సక్రమంగా రాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారని అందరికీ సరిపడా యూరియా అందించడం కోసం వ్యవసాయ అధికారులు వ్యవసాయ సహకార సంఘం నిర్వాహకులు కృషి చేయాలని విన్నవించారు. ఇప్పటికే వరి తదితరుల పంటలకు యూరియా అందకపోవడంతో పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్ రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, తొలుపునూరి శ్రీనివాస్,మునికుంట్ల లెనిన్, శానాగొండ వెంకటేశ్వర్లు,బావండ్లపల్లి సత్యం,బండ జగన్మోహన్ రెడ్డి, శానాగొండ రాము, జనపాల లక్ష్మణ్, జల్లెల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘంలో ఘనంగా అన్న ప్రధాన కార్యక్రమం





**- అన్ని దానాలోకెల్లా అన్నదానం మిన్న**

**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 06**
అన్ని దానాల కెల్లా అన్నదానం మిన్న కొమ్మయగూడెం గ్రామంలో గౌడ సంఘం లో శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు . అన్న ప్రధానం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుంది. దేవుని ఆశీస్సులు ప్రజల పైన ఉండాలని సకల జీవరాసులు సుఖంగా ఉండాలని, కమిటీ సభ్యులు కోరుకున్నారు. కమిటీ సభ్యులు వెంకటరమణ శ్రీనివాస్, జగన్, రమేష్, ఐలాపురం రమేష్, వెంకటేష్, గణేష్ నాగరాజు శివ , మల్లేష్, మాలింగం, ఎర్ర రామ లక్ష్మయ్య, నిమ్మల అమరేందర్, అమర్నాథ్, బోయపల్లి శ్రీశైలం, ఆకిటీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు గుంతలు పడి ప్రమాదకరంగా మారిన వాటిని గుర్తించి తక్షణమే పనులు మొదలుపెట్టాలి

**- వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్ చేయాలి ఆగిపోయిన రోడ్ల ను తిరిగి ప్రారంభించాలి**

**- నియోజకవర్గం లోని ప్రతి రోడ్డు మోటరబుల్ కండీషన్ ఉండాలి**

**- 1000 కోట్ల వ్యయంతో నియోజకవర్గం లో నిర్మాణ దశలో, మంజూరి దశలో ఆర్ అండ్ బి రోడ్లు**

**- 500 కోట్ల వ్యయంతో నిర్మాణ దశ లో,మంజూరు దశలో పంచాయతీ రాజ్ రోడ్లు**

**- 1500 కోట్లతో వివిధ దశల్లో నియోజకవర్గం లో రోడ్ల అభివృద్ధి పనులు, మరో 500 కోట్లతో రోడ్ నెట్ వర్క్ పనులు పూర్తయ్యేలా భవిషత్తు ప్రణాళికలు**

**- ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్ల పై సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 06:**
నియోజకవర్గంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన రోడ్లని వెంటనే రిపేరు చేయాలని, గుంతల మయంగా మారి ప్రమాదకరంగా మారిన రోడ్లను గుర్తించి త్వరితగతిన వాటిని పూడ్చివేయాలని, వర్షాల వల్ల ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అన్నారు మునుగోడు శాసనసభ్యులు సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో యాదాద్రి నల్గొండ జిల్లాల ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు... రోడ్లు మరియు భవనాల శాఖకు సంబంధించి నియోజకవర్గంలో ఇప్పటికే 700 కోట్ల రూపాయలతో 221 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మరో 343 కోట్ల వ్యయంతో 120 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధి పనులు మంజూరు దశలో ఉన్నాయని, మరొక 170 కోట్ల వ్యయంతో 4 రోడ్లను %నాలుగ్% రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోసల్స్ పంపించామని తెలిపారు... పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఇప్పటికే 254 కోట్ల వ్యయంతో 75 రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, మరొక



262 కోట్ల వ్యయంతో 58 రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామన్నారు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ కలుపుకొని 1500 కోట్ల రూపాయలతో వివిధ దశల్లో రోడ్ల అభివృద్ధి కి పనులు జరుగుతున్నాయన్నారు.. రాబోయే కాలంలో మరో 1500 కోట్ల రూపాయలు రోడ్లకు నిధులు తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వీటితో మునుగోడు నియోజకవర్గంలోని రోడ్డు నెట్వర్క్ రూపురేఖలన్నీ మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి నల్గొండ జిల్లాల అధికారులు, ఏడు మండలాలకు చెందిన ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అధికారులు, రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ వార్డు అందుకున్న అలుగోముల శ్రీనును అభినందించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**- విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైన ఉంది**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు సెప్టెంబర్ 06:**
అడవిదేవులపల్లి మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న అలుగోముల శీనును ఉపాధ్యాయ దినోత్సవం రోజు జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఎంపీ రఘువీరారెడ్డి ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అలుగోముల శీనును అభినందనలు వ్యక్తం చేసి సత్కరించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరి కుంట్ల సుధాకర్ బొడ్డుపల్లి అశోక్ ఉప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గణపతి లడ్డు దక్కించుకున్న కంచర్ల సందీప్



**మునుగోడు, సెప్టెంబర్ 6 ( వెలుతురు):**
మండల కేంద్రంలోని 2వ వార్డులో ఐకాన్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుడి లడ్డు వేలంలో రూ. 8,516 ధర పలికింది. నిమజ్జనం సందర్భంగా ఆలయ కమిటీ శుక్రవారం రాత్రి లడ్డూ వేలం వేసింది.పట్టణ కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు కంచర్ల సందీప్ వేలంలో దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యాట గణేష్,యాట మధు,యాట విజయ్, ఉదయ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కవిత ఓ కొరివి దయ్యం

**- మంత్రి జూపల్లి విమర్శలు**

**జోగులాంబ గద్వాల,సెప్టెంబర్6( వెలుతురు):**
మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని అన్న కవిత కూడా ఓ కొరివి దయ్యం అంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని కవితనే చెప్పారని తెలిపారు. తాను ఆనాడు మంత్రి పదవి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి రాలేదని పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతర వేసిందని విమర్శించారు. కవిత కొంత దాచిపెట్టి.. కొంత మూసిపెట్టి మాట్లాడుతున్నారని జూపల్లి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో 2-ఇబిఔ ఇళ్ల గృహ ప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో.. మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ ఎమ్మెల్సీ కవితపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**- పి.రాములు నేత జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు**

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 06:**
తేదీ 8-9-2025 నాడు మధ్యనం 2 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఈ సమావేశమునకు తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో జరుగును కావున తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోరే ప్రజా సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు కార్మిక నాయకులు వ్యవసాయ కార్మిక నాయకులు స్వచ్ఛందంగా రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని సమావేశాన్ని దిగ్విజయం చేయగలరు సమావేశం లోని ముఖ్యంశాలు ఎప్పటికప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలను చైతన్యం చేయడం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర భారత దేశానికి సంబంధించిన వర్తకులు కార్మికులు మన రాష్ట్రానికి వలస వచ్చి మన యొక్క వర్తకులను మన కార్మికులను మరియు వ్యవసాయ కార్మికులను వ్యాపార రంగంలో శ్రామిక రంగంలో కృంగదీస్తున్నారు దీని మూలంగా తెలంగాణ రాష్ట్రంలోని వర్తకులు కార్మికులు వ్యవసాయదారులు అనేక రకాలుగా నష్టపోతున్నారు ఈ విషయాల పైన ప్రత్యేకమైన చర్చా ఉంటుంది అదేవిధంగా ఇంకా కొంతమంది ఉత్తర భారతీయులు రాష్ట్రం లోపల అనేక రకాల మోసాలకు



పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్నారు ఉదాహరణకు నకిలీ వస్తువుల విక్రయం కల్తీ తినుబండ రాళ్ల తయారీ చేస్తూ మోసపూరితమైన స్కీమ్ లతో వ్యాపారం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య ప్రజలకు అనేక రకాలుగా అనారోగ్యాలకు గురి చేయడమే కాకుండా వారికి నకిలీ వ్యక్తులు విక్రయించి వారి ధనాన్ని కూడా దోచుకెళుతున్నారు అనేక సందర్భాలలో రకరకాల మోసపూరిత వ్యాపారాలు నిర్వహించి తెలంగాణ సామాన్య ప్రజానీకానికి పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు ఇట్టి విషయాల మీద ప్రత్యేకమైన చర్చ అదేవిధంగా భవిష్యత్ కార్యాచరణ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసం అనేక రకాల ప్రజా సంఘాలు వారికి తోచిన విధంగా తమకు తామే వాళ్లకు ప్రజా సంఘాన్ని నామకరణం చేసుకొని ముందుకెళుతున్న సంగతి తెలిసినదే అయినప్పటికిని ఏది ఏమైనా ప్రతి సంఘం యొక్క లక్ష్యం తెలంగాణ ప్రజల రక్షణ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కాబట్టి ఎవరు ఏ రకంగా ముందుకు వెళ్లిన అందరం కూడా మాసానికి ఒకసారి రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా ఏకమై ముందుకు కదలాలని కార్యచరణలో భాగంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగినది

ఇటి సమావేశానికి అందరూ కూడా సమయపాలన పాటించి స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేయగలరని కోరుకుంటున్నాము కార్యక్రమంలో జాగో తెలంగాణ ప్రధాన కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ బెడబుడగజంగం నాయకులు మాదినం శివ ప్రసాద్ ,పి.దేషరథ్ ,వడ్డెర సంఘం నాయకులు పల్లెపు శేఖర్ ,డివిజన్ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి ధనరాజ్ జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యార్థి నాయకులు కార్తీక్ రామ్ చరణ్ బాలకృష్ణ రవి కిషోర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు

## వినాయకుడి నిమజ్జనోత్సవం

# ఐక్యతకు మారుపేరు

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**

వినాయకుడి నిమజ్జనోత్సవం ఐక్యతకు మారుపేరు అని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగ కెపిహెచ్బి కాలనీ 6వ ఫేస్ నేతాజీ స్పోర్ట్స్ గ్రౌండ్ యూత్ అసోసియేషన్, కూకట్ పల్లి ఐక్యత మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకి తులసీ రావు, మనోజ్ చౌదరి, క్రాంతి కుమార్ ఆహ్వానాల మేరకు ఆయన ముఖ్యఅతిథిగా విగ్నేశ్వరుని నిమజ్జన మహోత్సవానికి హాజరై గణనాథుడినికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, నిమజ్జన కార్యక్రమాలని ప్రారంభించారు. అనంతరం మండప నిర్వాహకులు అతిధులను ఘనంగా శాలువాలతో సత్కరించి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. నిర్వాహకుల ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గణనాధుడు విజ్ఞానానికి, విజయానికి ప్రతీక అని మన సమాజంలో ఐక్యత, అభివృద్ధి, శాంతి కోసం ఆయన కృప అందరికీ లభించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. గణపతి బప్పా ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు సమాజంలో ఐక్యత, స్నేహభావానికి దారితీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, ములుగు భీంరావు, సంజీవ రావు, మేకల మైకేల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, రేష్మా, సరోజ, శ్రీధర చారి, వనజ, ఎండీ ముగ్ధుమ్, కొమ్ము బాబు రావు, శేషగిరి, దేశాల్ మిత్ర మండలి సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్....



**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**

వినాయక చవితి సంధర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ, శ్రీ తులసి నగఫ్, షిర్డీ నగర్, చక్రధర్ నగర్, ధరణి నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను శనివారం ఆయన సందర్శించి, గణేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, మహిళలు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని ప్రత్యేక పూజలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**

వినాయక చవితి సంధర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, గాంధీ నగర్, తులసి నగర్, సాయి నగర్ వెస్ట్ కాలనీ లలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను ఆయన సందర్శించి, గణేష్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని యువనేత చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న జనసేన వీర మహిళ వీర మహాలక్ష్మి కి ఆర్థిక సహాయం అందజేసిన ఎన్నారై మహారాణి...

**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**




జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో అట్లాంటా తాజ్ చెందిన ఎన్ఆర్ఐ జనసైనికుడు యడవల్లి మహారాణా తమ కుటుంబ సభ్యుల రేవు సునీల్ కుమార్, యడవల్లి మౌళిమ , రేవు ఆర్క ద్వారా క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్న బొండాడ మహాలక్ష్మి కి చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి వీర మహిళా కోఆర్డినేటర్ నాయకురాలు అల్లం శెట్టి భాగ్యలక్ష్మి, కొల్లా శంకర్ , అంజి , శేర్లింగంపల్లి వీర మహిళ నాయకురాలు ద్రాక్షాయిని, జూబ్లీహిల్స్ జనసేన నాయకుడు బండి కల్ల శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు...

**- రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు..**

**- ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...**





**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**

శేర్లింగంపల్లి నియోజకవర్గంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతి కాలనీలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కొలువుదీరిన గణనాధునికి పూజారి కిరణ్ పంతులు మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారికి హారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుమారు 200 మంది మహిళచే కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవికి అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ఘనంగా శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ రావు, శ్రీధర్ రావు, చంగల్ రెడ్డి, శ్రీనివాసరావు, జలంధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సుభాషిని, మంజుల, అన్నపూర్ణ, లక్ష్మి శ్రీవాణి కరుణ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ప్రత్యేక పూజలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని చైతన్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆర్కే స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం , కూకట్పల్లి లోని పాత శివాలయం లో నిమజ్జన కార్యక్రమం, సుమిత్రానగర్ లోని శ్రీరామ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ,భాస్కర అపార్ట్మెంట్స్, రామకృష్ణ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో స్వామి వారిని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు దర్శించుకుని ప్రత్యేక పూజలో చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిన కూడా

# భోజనంలో నాణ్యత పెరగడం లేదు



**- మర్రిగూడ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల హాస్టల్ తనిఖీ**

**- వండిన ఆహారం, రోజువారి మెనూ పరిశీలన**

**- ప్రతి రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీలు**

**- 1 కోటి 25 లక్షల సొంత ఖర్చుతో కస్తూరిబా పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు బాత్రూమ్స్ లెట్ రూమ్స్ ను పరిశీలన**

**- ఆట స్థలం కాంపౌండ్ వాల్, మురుగునీటి ట్యాంక్ నిర్మాణాలపై పలు సూచనలు**

**- కస్తూరిబా బాలికల పాఠశాల కాంపౌండ్ వాల్ లోపల ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని ఏఈ కి ఫోన్ లో ఆదేశించిన...**

**- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 06:**

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు మునుగోడు





శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి విద్యార్థినుల డార్మెటరీ హాల్, డైనింగ్ హాల్, వంటగది, బాత్రూంలు, లెట్ రూమ్ లు పరిశీలించి నాణ్యమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.... ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచినప్పటికీ విద్యార్థులకు పెట్టె భోజనంలో నాణ్యత ఉండడం లేదని అన్నారు... అనంతరం మోడల్ పాఠశాలను పరిశీలించారు తరగతిగదులు ఆటస్థలం పరిశీలించి మోడల్ పాఠశాల అభివృద్ధికి స్థానిక నాయకులతో కమిటీ ఉంటుందని, వారందరూ వచ్చి మోడల్ పాఠశాలలో ఏ ఏ సమస్యలు ఉన్నాయని విషయాలకు సంబంధించి పరిశీలన చేసి పరిష్కరిస్తారని తెలిపారు

అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు చేరుకొని 1 కోటి 25 లక్షల తన సొంత ఖర్చుతో నిర్మిస్తున్న తొమ్మిది నూతన తరగతి గదులను, 30కి పైగా బాత్రూంలు లెట్ రూమ్ లను, మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు... కస్తూరిబా పాఠశాల ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాలను తీగలను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను ఫోన్లో ఆదేశించారు... కస్తూరిబా పాఠశాల విద్యార్థినులకు ఆడుకోవడానికి నూతన ఆటస్థలం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు..

మర్రిగూడ మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను సర్వే చేయించి ఆక్రమణలకు గురి కాకుండా చూడాలని అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ఆదేశించారు... ఆట స్థలాన్ని ప్రభుత్వ భూమి ఎంతవరకు ఉంటే అంతవరకు విస్తరించాలని సూచించారు.

గౌరవ ఎమ్మెల్యే గారి వెంట డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తోపాటు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# మునుగోడు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతం

**- ప్రజలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి కంటి విషయంలో ఇంకా జాగ్రత్తగా ఉండాలి**

**- రాజకీయాల కంటే సామాజిక కార్యక్రమాలకే ఎక్కువ సమయం కేటాయిస్తా**

**- మరిగూడ మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలలో నా సొంత నిధులు 1 కోటి 25 లక్షలతో మౌలిక సదుపాయాల నిర్మాణం జరుగుతుంది**

**- గ్రామానికి పదిమంది ధనవంతులు ఉంటారు. ఆ ధనవంతులు బయటికి వచ్చి గ్రామంలో సామాజిక కార్యక్రమాలు చేస్తే పేదరికం ఉండదు అభివృద్ధిలో తిరుగుండదు**

**-ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**





**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 06:**

మునుగోడు మండలం కోదాబక్ష పల్లి గ్రామంలో పాశం ధర్మ రెడ్డి గారి జ్ఞాపకార్థం కుమారుడు పాశం కిరణ్ కుమార్ రెడ్డి మరియు శంకర నేత్రాలయ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటిపొర వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. కంటిపుర సమస్య ఉన్నవారికి వెంటనే మొబైల్ ఆపరేషన్ థియేటర్లో అక్కడే ఆపరేషన్ చేసే విధంగా ఏర్పాటుచేసిన మొబైల్ ఆపరేషన్ థియేటర్ ని కూడా ప్రారంభించారు... మునుగోడు నియోజకవర్గం ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతమని ఇక్కడ ప్రజలు ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని కంటి ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు... తనకు రాజకీయాల కంటే సామాజిక కార్యక్రమాలు చేసే దాంట్లోనే ఎక్కువ సమయం కేటాయిస్తానని... నియోజకవర్గ వ్యాప్తంగా 18 రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రభుత్వ నుండి వచ్చే నిధులను వాడుకుంటూనే నాతోపాటు దాతల సహాయంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు... ప్రతి గ్రామంలో 10 మంది వరకు ధనవంతులు ఉంటారని ఆ పది మంది ధనవంతులు బయటికి వచ్చి గ్రామ అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తే పేదరికం అనేది



ఉండదని గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయని సూచించారు...

# మహిళలకు బహుమతులను అందజేసిన ఎర్రవల్లి సతీష్ రావు...



**కూకట్ పల్లి సెప్టెంబర్ 6 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఆదిత్య నగర్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుడి కి సాంప్రదాయ బద్ధంగా తొమ్మిది రోజులపాటు వినూత్న రీతిలో పూజల అందించిన మహిళలకు బిఆర్ఎస్ నాయకుడు ఎర్రవెల్లి సతీష్ రావు బహుమతులను అందజేశారు.

# అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**



**అమీన్‌పూర్ వెలుతురు సెప్టెంబర్ 06:**
గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్.ఎల్.ఎన్ హెూమ్స్, భారత్ నగర్, రాఘవేంద్ర కాలనీ, నందన్ హెూమ్స్, గ్రీన్ మీడోస్, గీతా హెూమ్స్, సాయి కృప కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించి, గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కాట సుధా ని ఘనంగా సన్మానించారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ సొంత నిధులతో వేములవాడ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత

**- ఆసుపత్రి అధికారులకు అంబులెన్స్ ను అందజేసిన బీజేపీ వెహికల్ ఇంఛార్జ్ సాంబాయిపల్లి**

**వేములవాడ వెలుతురు సెప్టెంబర్ 06:**



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో వేములవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అంబులెన్స్ ను అందించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వెహికల్ ఇంఛార్జ్ సాంబాయిపల్లి శ్రీనివాసరెడ్డి శనివారం రోజున అంబులెన్స్ తోపాటు వాటికి సంబంధించిన పత్రాలను వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో రోగులకు అత్యవసర సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడనుంది. బండి సంజయ్ గతంలోనూ వేములవాడసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున వైద్య పరికరాలను అందించారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా సొంత ఖర్చులతో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువ గల వైద్య పరికరాలను అందించారు. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి పెద్ద ఎత్తున మెడికల్ ఎక్విప్ మెంట్లను అందించారు. కరోనా సమయంలోనూ వేలాదిమందికి రెమిడిసివర్ ఇంజక్షన్లను, పీపీఈ కిట్లను అందజేసి ప్రాణం పోశారు. బీజేపీ సురక్షా పేరిట వేలాది మందికి ఉచితంగా కాన్సట్రేటర్స్, రక్త దానం చేశారు. త్వరలోనే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్సార్) కింద దాదాపు రూ.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందించేందుకు ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశారు. అతి త్వరలోనే ఆయా పరికరాలను వేములవాడసహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు అందించనున్నారు.

# వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6**




వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ - 2007, రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్ (టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్.) ఆన్లైన్ పోర్టల్ ద్వారా / మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ లో కేసులు దాఖలు చేసే విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని, ఈ నేపథ్యంలో టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు తమ హక్కులను రక్షించుకోవడానికి, సమస్యల పరిష్కారం కోసం పోర్టల్ వేదికను వినియోగించుకోవాలని తెలిపారు.

# అంగరంగ వైభవంగా కూకట్ పల్లి వినాయక భక్త బృందం గణేష్ నిమజ్జన శోభయాత్ర...

**- బోలో గణేశ్ మహరాజ్‌కీ జై..**
**నినాదాలతో మార్మోగిన వీధులు..**
**- ఆకట్టుకున్న మేళ తాళాలు, కోలాటాలు, నృత్యాలు...**
**- 5 లక్షల పదివేల రూపాయలకు**
**లడ్డూ దక్కించుకున్న రంభప్ప గారి ఆంజనేయులు...**



**కూకట్ పల్లి సెప్టెంబర్ 06 వెలుతురు:**
కూకట్ పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కూకట్ పల్లి బిజెపి కార్యాలయం వద్ద భారీ వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించారు. భక్తిశ్రద్ధలతో 11 రోజులపాటు దూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిరోజూ



నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఆటలు ప్రజలను అలరించాయి. అన్నప్రసాద వితరణ, 11వ రోజు శనివారం వినాయక నిమజ్జన సందర్భంగా ఆటాపాటలతో ఉత్సవం ఘనంగా కొనసాగింది. కోలాటం, ఉట్టికొట్టడం వంటి ఆటలలో చిన్నా పెద్దా తేడా లేకుండా పాల్గొని ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. తరువాత కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలంపాట జరిగింది. ఇందులో భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. పోటా పోటీగా జరిగిన లడ్డూ వేలం పాటలో వినాయకుని లడ్డూను రంభప్ప గారి ఆంజనేయులు అంజమ్మ దంపతుల కుమారుడు నవీన్ రావు 5 లక్షల 10 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఆ తరువాత స్వామివారి శోభాయాత్ర కన్నులపండుగగా సాగింది. మేళా తాళాల నినాదాల మధ్య, నృత్యాలతో అలరించగా, "వెళ్ళిరా గణేశా %-% మళ్ళొచ్చే ఏడుకు మళ్ళిరా గణేశా" అంటూ భక్తులు ఉత్సాహంగా నినాదాలు చేశారు. అనంతరం ఊరేగింపుగా స్వామివారిని గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి వినాయక భక్త బృందం చైర్మన్ నాయినేని సూర్య ప్రకాష్ రావు, కన్వీనర్ చౌదరి సూర్య రావు, కోశాధికారి అర్చనపల్లి సూర్య రావు, ప్రధాన కార్యదర్శి పాపారావు, ఎంజాల పద్మయ, ఉపాధ్యక్షులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు



తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని శోభాయాత్ర ఊరేగింపులో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధం...!

**- గణనాథుని శోభాయాత్రకు సర్వం సిద్ధం..**
**- పెద్ద శబ్దాలతో కూడిన డి.జె సౌండ్స్ నిషేధం..,**
**- నిమర్జన సమయంలో సమయమనం పాటించాలి...**
**- గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను సిసి కెమెరాల ద్వారా పర్యాయవేక్షించడం జరుగుతుంది...**

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 06:**
సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా శనివారం అధిక సంఖ్యలో వినాయకుల నిమజ్జనాలు జరగనున్న నేపధ్యలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా సుమారు 800 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలు సిసి కెమెరాల పర్యవేక్షణలో ఉన్నాయని, గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను సిసి కెమెరాల ద్వారా పర్యాయవేక్షించడం జరుగుతుందని, అల్లర్లు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది అన్నారు. జిల్లా షి-టీం బృందాలు నిరంతరం గస్తీ కాస్తూ.. ఆకతాయిలకు చెక్ పెట్టడం జరుగుతుంది అన్నారు. గణనాథుని శోభాయాత్ర ఊరేగింపులో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని, ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలను పాటిస్తూ పోలీసువారి సూచనలను పాటించాలని సూచించారు. మత సాంప్రదాయాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో శాంతియుత



వాతావరణంలో శోభాయాత్రను పూర్తి చేయాలని అన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని అన్నారు. శోభాయాత్రను వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా బారికెట్స్ ఏర్పాటు చేయించడం జరిగిందని, విగ్రహాలను నిమర్జనం చేయడానికి క్రేన్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగిన తక్షణం స్పందించడానికి గజ-ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

సబ్-డివిజన్ల వారీగా డియస్పి లచే బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందని, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు తక్షణం స్పందించి, గుంపును చెదరకొట్టడానికి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ టిమ్స్ సిద్ధంగా ఉంటాయన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు.

గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన సమయంలో పాటించవలసిన సూచనలు:
1.ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.. 2. వినాయక విగ్రహములను తీసుకొనివెళ్లే వాహనములలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, టపాకాయలు, మండే స్వభావం కలిగిన పదార్థాలు అనగా పెట్రోలు, డీజిల్ మొదలగునవి ఉంచరాదు. 3.విగ్రహాలను తీసుకొని వెళ్లే వాహనం మంచి కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలి.. 4.నిమజ్జనంలో పాల్గొనే వారు ఎలాంటి మత్తు పదార్థాలు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి. 5.ఎలాంటి వదంతులను నమ్మకూడదు, అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తుల పై డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వగలరని వారు కోరారు.

# వాసవి వాగ్దేవి క్లబ్ - సేవలో అగ్రగామి

**- సేవా కార్యక్రమంలో భాగంగా పాత్రికేయులకు సన్మానం**

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 06:**
వాసవి వాగ్దేవి క్లబ్ వారు చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ క్లబ్ సభ్యులు సమాజంలో అవసరమైన ప్రతి రంగంలో సేవా దృక్పథంతో ముందుకు వస్తున్నారు.పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పాఠశాల కిట్లు, నోట్‌బుక్స్, యూనిఫార్ములు అందించడం ద్వారా వారి విద్యా ప్రయాణానికి తోడ్పాటు అందిస్తున్నారు.ఆర్థికంగా బలహీన వర్గాల రోగులకు వైద్య





సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాలు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ప్రాణాధారమవుతున్నారు.అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, వికలాంగుల ఆశ్రమాల్లో ఆహారం, బట్టలు పంపిణీ చేసి వారితో పండుగలు జరుపుకోవడం ద్వారా సేవాస్ఫూర్తిని చాటుతున్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పంపిణీ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించే ప్రచారం, శుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మహిళా సాధికారత కోసం స్వయం ఉపాధి శిక్షణలు, కుట్టు యంత్రాల పంపిణీ, వృత్తి నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.సహజ విపత్తులు వచ్చిన సందర్భాల్లో తక్షణ సహాయం అందించడానికి ముందుంటూ, ఆహారపదార్థాలు, దుస్తులు, మందులు పంపిణీ చేస్తున్నారు.సామాజిక బాధ్యతను మించిన సేవ భావనతో, వాసవి వాగ్దేవి క్లబ్ సమాజానికి అండగా నిలుస్తోంది. వాసవి మాత వాగ్దేవి ఆశీస్సులతో ఈ సేవా యజ్ఞం నిరంతరంగా కొనసాగుతుందని క్లబ్ సభ్యులు తెలిపారు.

**పాత్రికేయుల సన్మానం**

సేవా కార్యక్రమంలో భాగంగా వాసవి వాగ్దేవి క్లబ్ వారు పాత్రికేయులను ప్రత్యేకంగా సన్మానించారు. సమాజానికి అద్దం పట్టే పాత్రికేయుల సేవను గుర్తించి, వారికి శాలువాలు కప్పి, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ %-%మీడియా సమాజానికి మార్గదర్శక దీపంలా నిలుస్తోంది. జర్నలిస్టులు చేస్తున్న అహర్నిశ కృషి వలనే సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొనిన వాసవి క్లబ్ పెద్దలు పద్మ అరుణ ఐపీసీ ఆఫీసర్ పాత రాధా కిషన్ రీజన్ చైర్పర్సన్ వాగ్దేవి క్లబ్ అధ్యక్షురాలు రూప శ్రీ ప్రధాన కార్యదర్శి వజ్జల రాజమణి కోశాధికారి గంపహారిణి పాల్గొన్నారు.

# కమిషన్లు రావనే పేదలకు ఇళ్లు కట్టలేదు

**- కాళేశ్వరంతో కమిషన్లు లాగారు**

**- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసారు**

**- మంత్రి పొంగులేటి ఘాటు విమర్శలు**

**వనపర్తి,సెప్టెంబర్6( వెలుతురు):**
కల్వకుంట్ల కుటుంబం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని కాళేశ్రం కట్టారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పుల భారం ప్రజలపై మోపిందని ఆక్షేపించారు. శనివారం వనపర్తి జిల్లాలోని పెద్దమందడి



మండలం మంగంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు తమ ప్రభుత్వం నెల నెల వడ్డీలు కడుతూనే.. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడెడ్లలా ముందుకు తీసుకుపోతున్నామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పేదవారిని ఓటు-బ్యాంకుగా మాత్రమే చూశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని.. పాత రేషన్ కార్డుల్లో 17 లక్షల మంది పేర్లను చేర్చామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సంవత్సరానికి రెండువేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చి ఉంటే అందరికీ ఇళ్లు వచ్చేవని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇళ్లు కడితే కమీషన్లు రావని తెలిసి మాజీ సీఎం కేసీఆర్ ఇళ్లను కట్టలేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కమీషన్లు వస్తాయని తెలిసి ఆ ప్రాజెక్టును చేపట్టారని విమర్శించారు. కాళేశ్వరంలో కేసీఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. రాబోయే మూడు విడతల్లో ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిచ్చి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# పలు గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన సమ్మిగౌడ్ చిలువేరు

## అభయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని గణపతి పూజలలో పాల్గొన్న వద్దిరాజు దేవేందర్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్



**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 06:** కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలోని శ్రీ బ్రహ్మం గారి గుడి దగ్గరలో అభయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుడుడిని, ఏర్పాటుచేసిన భక్తుల వద్ద ఏకదంతుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ... నాపై అభిమానంతో మీరు నన్ను ఆహ్వానించి గణపతి పూజలో పాల్గొనేలా నాకు అదృష్టం కల్పించిన మీకు మీ గ్రామా ప్రజలకు ఆ గణనాధుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.అదేవిధంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మేము పిలవగానే మాపై ప్రేమతో వచ్చి విగ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు మీకు మీ కుటుంబానికి నిండు నూరేళ్లు ఉంటాయని కోరుకుంటూ సమ్మి గౌడ్ కు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దామర కొండ ప్రవీణ్, తరాల సంపత్,ఎర్రం శెట్టి అశోక్, ఆరుద్రపు శ్రీను,పాయిరాల శరత్, లింగాల నర్సయ్య, కొనకటి మహేందర్,సాయి తదితరులు పాల్గొన్నారు

## హన్మంత్ రావు నగర్ కాలనీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్





**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 06:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం హనుమంతరావు కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను సందర్శించి,విగ్నేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరంవినాయక కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఆ గణేశుని కరుణాకటాక్షాలు సమ్మి గౌడ్ కు వారి టుంబానికి ఎల్లవేళలా ఉంటాయని, మా ఆహ్వానం మేరకు వచ్చి గణపతి పూజలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఎండి పాషా,బి.సాంబ,బి, నరేష్,బి.సురేష్,ఎండి ఇమ్రాన్,అరుణ్,దేవి, హరీష్,,హరి,స్వామి, ప్రదీప్,అనిల్,నాగరాజు, నితిన్,భవాని,శంకర్, యాకేష్,సామిల్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ బలి యూత్ ఆధ్వర్యంలో గణేశుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు



**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 06:** కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో బజరంగ భళి యూత్ ఆధ్వర్యంలో వినాయకుని మండపానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చేలువేరు సమ్మయ్య గౌడ్.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ... అన్నా అని ఏదైనా అడిగితే వెంటనే స్పందించి వారు మాకు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించడం వారి గొప్ప మనసుకు మేము కృతజ్ఞులమని అన్నారు. అదేవిధంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... నాపై అభిమానంతో ప్రేమతో నన్ను పిలిచి మీ అందరితో మమేకం చేసుకొని ఆ వినాయకుని పూజలో నన్ను భాగస్తులు చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని,ఆ దేవుడి కరుణాకటాక్షాలు మీకు మీ గ్రామానికి ఎల్లవేళలా ఉండాలని ఆ ఏకదంతుని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విలాసాగరం అనిల్, మురళి,అఖిల్, రాజేందర్,మహేష్, ప్రవీణ్,ప్రశాంత్,బోయిన ఉప్పలయ్య,నరేష్, రఘు,సాయి,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ యువసేన కమిటీ ఆధ్వర్యంలో గణేశుని పూజల్లో పాల్గొన్న చిలువేరు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 06:** కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో అంబేద్కర్ యువసేన కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయకుని మండపానికి ముఖ్యఅ తిథిగా హాజరై గణపతి ప్రత్యేక పూజల్లో పాల్గొని పూజలు చేసారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం అంబేద్కర్ యువసేన కమిటీ సభ్యులు అదేవిధంగా తాళ్లపూస పల్లి గ్రామ ప్రజలకు ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం అంబేద్కర్ యువసేన కమిటీ వారు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు మా వినాయకుడి మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నందుకు మీకు మీ కుటుంబానికి ఆ దేవుడి ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉంటాయని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సంపన్నులై ప్రజాదరణతో మీరు అనుకున్న ఆశయాలు నెరవేరాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కండే నాగన్న,కండే నగేష్ భారతాల రవి, మరికంటి శ్రవణ్,గద్దల ప్రశాంత్,కొమిరే ప్రశాంత్,గద్దల శ్రీకాంత్, కండె వెంకటేష్, కందుకూరి చందు, భారతాల గణేష్,తుల్లా రమేష్,పట్ల రాకేష్, కందుకూరి సాయి, లోకేష్,అఖిల్,మహేష్, రమేష్,సనత్ కుమార్, నాగేంద్రబాబు, రాంబాబు,వెంకటేష్, యాకన్న,సంతోష్, వెంకటేష్,విగ్నేష్,పట్ల ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వల గ్రామంలో మహిళా భక్తులు ఏర్పాటుచేసిన గణపతి ప్రత్యేక పూజల్లో చిలువేరు సమ్మి గౌడ్



**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 06:** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటుచేసిన ఏకదంతుని ప్రత్యేక పూజలకు ముఖ్య అతిథిగా హాజరై వారి ఆహ్వానం మేరకు గణనాధుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్,ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ప్రత్యేక పూజలు చేసి ఆ వినాయకుని ఆశీర్వాదాలు కరుణ కటాక్షాలు నాతోటి అక్కాచెల్లెళ్లకు వారి కుటుంబాలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం మహిళా భక్తులు మాట్లాడుతూ... మేము అడిగిన వెంటనే స్పందించి ప్రతి సంవత్సరం విగ్రహ దాతగా ఉంటానని చెప్పి విగ్రహం ఇప్పించి ఎల్లవేళలా మాకు సహాయ సహకారాలు అందిస్తున్న మా సోదరుడు సమ్మి గౌడ్ కు మా నుండి అన్ని విధాల సహకారం ఉంటుందని,వారు వారి కుటుంబం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో సంపన్నులై ఉండే విధంగా ఆ వినాయకుని ఆశీర్వాదం నిండు నూరేళ్లు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మహిళా భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## కేసరిమిత్ర యూత్ ఏర్పాటుచేసిన గణనాధుని ప్రత్యేక పూజల్లో సమ్మి గౌడ్ చిలువేరు

### సమ్మి గౌడ్ చేతులమీదుగా లడ్డు లక్కీ డ్రా -విజేతలకు అందజేత

### సభ్యులందరికీ సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి 45 టీ షర్ట్ లు అందజేత



**కేసముద్రం వెలుతురు సెప్టెంబర్ 06:** కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ లో కేసరి మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుని మండపానికి యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని గణనాధుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసరి మిత్ర యూత్ సభ్యులు, విలేజ్ కేసముద్రం గ్రామ ప్రజలు, ఆటో యూనియన్ సభ్యులు ఆ వినాయకుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం లడ్డు పాట వేలం వేయగా లడ్డు, కలశం, పంచ కండువాలు చీటీ డ్రా సమ్మి గౌడ్ చేతుల మీదుగా తీసి గణపతి లడ్డు గెలుచుకున్న కొలిపాక గోపి,కలశం గెలుచుకున్న వేల్పుల శ్రీ హర్ష,పంచ,కండువా గెలుచుకున్న నార బోయిన రమేష్ లకు అందజేయడం జరిగింది.అన్నా అంటూ ఆదరిస్తున్న కేసరి యూత్ సభ్యులు అడిగిన వెంటనే స్పందించి వారికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి 45 టీ షర్టులను అందజేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ... మాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న మా అన్న సమన్నకు ఎల్లవేళలా మేము తోడుంటామని, అదేవిధంగా ఆ ఏకదంతుని ఆశీస్సులు సమ్మి గౌడ్ అన్నకు తన ఆశయాలు నెరవేర్చడంలో తోడ్పడాలని కోరుకుంటున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డొనికల రాజు, కొమ్ము నరేష్,ఎస్కే తాజా,ఎస్ కే యాకూబ్, నాగరాజు,సందీప్, సాయి,దాసరి సందీప్,సిహెచ్ సురేష్, శ్రీనాథ్,ఈశ్వర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు..






## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

**- యాదాద్రి సహా ప్రధాన ఆలయాల మూసివేత**

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్6( వెలుతురు):** ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన, ఉప, అనుబంధ ఆలయాలను మధ్యాహ్నం నుంచి మూసివేయనున్నట్లు- అధికారులు తెలిపారు. నిత్య కైంకర్యాలు, నివేదన ముగించి ఆలయాన్ని మూసివేయనున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ఆలయ సంప్రోక్షణ చేసి సుప్రభాతం, బిందె తీర్థం, బాలభోగం, నిజాభి సహస్రనామార్చన నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల లోపు స్వామివారి దర్శనాలకు అనుమతించనున్నారు. ఆ తర్వాత తలుపులు మూసివేయనున్నారు. మధ్యాహ్నం 12, సాయంత్రం 4 గంటలకు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాల బ్యాచ్ రద్దు చేశారు. వాహన పూజలు మధ్యాహ్నం వరకే నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడ ఆలయం కూడా మూతపడనుంది. మధ్యాహ్నం ఆలయం మూసివేసి సోమవారం తెల్లవారు జామున తెరుస్తామని ప్రకటించారు. తిరుమల, శ్రీశైలం, కనకదుర్గ ఇలా ప్రధాన ఆలయాలన్నీ మూసివేయనున్నారు.

## 35లక్షలకు బాలాపూర్ గణేశ్ లడ్డూ

**- ఏకైకలుగా లడ్డూ కోసం యత్నిస్తున్న దశరథ గౌడ్**



**హైదరాబాద్,సెప్టెంబర్6( వెలుతురు):**

తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన బాలాపూర్ లడ్డూ వేలం పాట ఘనంగా సాగింది. ఈ సారి లడ్డూ వేలంలో భారీ ధర పలికింది. దీన్ని కర్మన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ అనే వ్యక్తి రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. వేలంలో 38 మంది భక్తులు పాల్గొన్నారు. గతేడాది ఈ లడ్డూను రూ.30.01 లక్షలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గతేడాదికంటే ఈసారి లడ్డూ ధర రూ.4.99 లక్షలు అధికంగా పలికింది. లడ్డూ విజేత దశరథగౌడ్‌ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సన్మానించింది. 'బాలాపూర్ లడ్డూ అంటే నాకు చాలా ఇష్టం. ఆరేళ్లుగా దీని కోసం ప్రయత్నిస్తున్నా. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ లడ్డూ దక్కింది. ఎంతో సంతోషంగా ఉందని దశరథగౌడ్ పేర్కొన్నారు. బాలాపూర్ గణేశుడి లడ్డూ కోసం ఆరేళ్లుగా ప్రయత్నిస్తున్నాని లడ్డూ విజేత లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. ఇన్నేళ్ల తర్వాత బాలాపూర్ గణేశుడి లడ్డూ దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. బాలాపూర్ గణేశ్ అంటే తనకు చాలా ఇష్టమని, గత కొన్నేండ్ల నుంచి ఇక్కడికి వస్తున్నట్లు- పేర్కొన్నారు. ఇవాళ ఆ భగవంతుడు నాకు లడ్డూను దక్కించాడు.. చాలా సంతోషంగా ఉందని లింగాల దశరథ గౌడ్ పేర్కొన్నారు. లడ్డూ విజేత దశరథ గౌడ్‌ను ఉత్సవ కమిటీ- సన్మానించింది. రూ. 35 లక్షల నగదును ఉత్సవ కమిటీకి దశరథ గౌడ్ అందించారు. రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న బాలాపూర్ గణేశుడి లడ్డూ మరోసారి భారీ ధర పలికింది. గత రికార్డులను బ్రేక్‌చేస్తూ వేలం పాటలో రూ.35 లక్షలకు కర్మాన్‌ఘాట్‌కు చెందిన లింగాల దశరథ గౌడ్ దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇది గతేడాదికంటే రూ. 4.99 లక్షలు అధికం. 2024లో బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితికి చెందిన కొలను శంకర్ రెడ్డి రూ.30.01 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ గణేశుడి ఊరేగింపు తర్వాత గ్రామంలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించారు. ఇందులో మొత్తం 38 మంది పాల్గొన్నారు. వారిలో ఏడుగురు స్థానికేతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. లడ్డూవేలం తిలకించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

## ప్రశాంతంగా సాగిన నిమజ్జోనోత్సవాలు

**- గంగ ఒడికి చేరిన బాలాపూర్ గణేశుడు**



**హైదరాబాద్,సెప్టెంబర్6( వెలుతురు):**

భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా కొనసాగాయి. హుస్సేన్ సాగర్‌లో.. ప్రసిద్ధ బాలాపూర్ గణేశ్ నిమజ్జన ప్రక్రియ పూర్తయింది. క్రేన్ 12 వద్ద బాలాపూర్ గణపతిని నిమజ్జనం చేశారు. భారీ ఊరేగింపు, కోలాటాలు, నృత్యాల మధ్యచేరుకున్న గణపతిని గంగ ఒడికి చేర్చారు.అనుకున్న సమయానికి ఖైరతాబాద్, బాలాపూర్ గనేశ్‌ల నిమజ్జనం పూర్తయ్యింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్ బండ్‌కు భారీగా గణనాథులు, భక్తులు తరలి వచ్చారు. సచివాలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం వాతావరణం చల్లబడటంతో భక్తుల సంఖ్య మరింత పెరిగింది. హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం వైభవంగా సాగుతోంది. నవరాత్రి ఉత్సవాల్లో లంబోదరులకు ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు నిమజ్జనానికి తరలిస్తున్నారు. వివిధ రూపాల్లో ఏర్పాటు- చేసిన విఘ్నేశ్వరుడి విగ్రహాలు బేగంబజార్ నుంచి ట్యాంక్‌బండ్‌కు తరలి వెళ్తున్నాయి. హనుమాన్, నరసింహ, వేంకటేశ్వరుడు, శ్రీకృష్ణుడు, శివుడి రూపాల్లో ఉన్న భారీ గణనాథుడి ప్రతిమలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వినాయక నిమజ్జనోత్సవం వైభవంగా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మక ఉత్సవాలకు నగరం వేది-కై-ందన్నారు. అర్ధరాత్రి 12 గంటల్లోపు అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని చెప్పారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు- తెలిపారు. సిబ్బంది కృషి వల్ల అంతా బాగా జరుగుతోందన్న ఆయన.. నిమజ్జనోత్సవంలో పాల్గొన్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం

**- కార్గో రోప్‌వే వైర్ తెగిపోవడంతో ఆరుగురు దుర్మరణం**

**గాంధీనగర్,సెప్టెంబర్6( వెలుతురు):**

గుజరాత్‌లోని పంచ్‌మహల్ జిల్లాలోని పావగఢ్ శక్తి పీఠంలో ఘోర ప్రమాదం జరిగింది. కార్గో రోప్‌వే వైర్ అకస్మాత్తుగా తెగిపోవడంతో ఆరుగురు మరణించారు. మృతుల్లో ఇద్దరు లిఫ్ట్‌మెన్లు, ఇద్దరు కార్మికులతో పాటు మరో ఇద్దరు ఉన్నారని చెబుతున్నారు. ఈ ప్రమాదం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో జరిగింది. పంచ్‌మహల్ కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హరీష్ దుధత్ ఈ సంఘటనను ధృవీకరించారు. ప్రమాదం తర్వాత, మొత్తం ప్రాంతంలో భయాందోళన వాతావరణం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. పావగఢ్ కొండ దాదాపు 800 మీటర్ల ఎత్తులో ఉంది. భక్తులు 2000 మెట్లు- ఎక్కడం ద్వారా లేదా రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకుంటారు. అయితే, శనివారం ఉదయం నుండి రోప్‌వే సేవ మూసివేయబడింది. వస్తువులను తీసుకెళ్లడానికి ఉపయోగించే కార్గో రోప్‌వేలో ఈ ప్రమాదం జరిగింది. పావగఢ్ శక్తి పీఠం మహాకాళి అమ్మవారికి అంకితం ఇవ్వబడింది. ఇక్కడ ప్రతి సంవత్సరం దాదాపు 25 లక్షల మంది భక్తులు దర్శనం కోసం వస్తుంటారు. ప్రమాదం జరగడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. సాంకేతిక దర్యాప్తు తర్వాతే ప్రమాదానికి అసలు కారణం స్పష్టంగా తెలుస్తుందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం, మృతుల కుటు-ంబాలకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు , అగ్నిమాపక శాఖ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ప్రాథమిక దర్యాప్తులో ఆరుగురు మరణించినట్లు- నిర్ధారించామని పావగఢ్ ఎస్పీ హరీష్ దుధత్ తెలిపారు. మృతదేహాలను పోస్ట్ మార్టంకు తరలించామని వెల్లడించారు. బలమైన గాలుల కారణంగా, ప్రయాణీకుల భద్రత కోసం రోప్‌వే ఆపరేషన్‌ను కూడా నిలిపివేశారని చెప్పుకొచ్చారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని విమర్శించే హక్కు బిజెపి, బిఆర్ఎస్ నాయకులకు లేదు...



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 06:**

గత 20 సంవత్సరాలుగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని నల్గొండ నియోజకవర్గ ప్రజలు ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారు. వారికి వచ్చే ప్రజాధరణ చూసి మా రాజకీయ భవిష్యత్తుకు ప్రమాదమని మంత్రి పై అవాకులు చవాకులు పేలుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ని హెచ్చరిస్తున్నాను.

గత 20 ఏళ్లుగా ఎటువంటి ఘర్షణ లేకుండా నల్లగొండ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుంటే నిన్న మొన్న రాజకీయ ఓనమాలు నేర్చుకొని ఏదో పాపులారిటీ కావాలని చూస్తున్న బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు మా సహనాన్ని పరీక్షించవద్దు.

మంత్రి పై తప్పుడు ఆరోపణలు విమర్శలు చేస్తే మేము చూస్తూ ఊరుకోము...

నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే చెప్పాడు కానీ ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ అనే పదమే మాట్లాడలేదు. దానిని కూడా రాజకీయం చేసి లబ్ధి పొందాలని బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారు.

మొన్నటి ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినా కూడా మీ బుద్ధి మారట్లేదు ఇకనైనా ప్రజల మనిషి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ఏమైనా అంటే బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఎవరు కూడా నల్గొండలో తిరగరు. తస్మాత్ జాగ్రత్త అని



**రేఖ బోయలపల్లి**

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అన్నారు.

## రాష్ట్రాల ఆర్థికమంత్రులతో చర్చించాకే శ్లాబులు

**- జిఎస్టీ శ్లాబులపై నిర్మలా సీతారామన్ వివరణ**

**- ధరలు దిగివచ్చి..సామాన్యులకు మేలుచేస్తుందని వెల్లడి**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6(ఆర్ఎన్ఎ):**

జిఎస్‌టి శ్లాబులు 5, 12,18, 28 శాతంగా ఉండేవి. అయితే ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా ఈ శ్లాబుల విధానం బిజెపి నిర్ణయం కాదని, రాష్ట్ర ఆర్థిక మంత్రుల సాధికార కమిటీ- తీసుకున్నదని శనివారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నాలుగు శ్లాబుల విధానంపై ప్రతిపక్ష పార్టీలు దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆమె శనివారం అన్నారు. నాలుగు శ్లాబుల విధానం కాస్తా.. తాజాగా జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో 5, 18 శాతం శ్లాబులకి తగ్గిస్తూ.. గతంలో ఉన్న 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తూ ఈ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఈ శ్లాబులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. తాజాగా ఈ విషయంపై నిర్మలా సీతారామన్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'సామాన్యులపై దృష్టిసారించి సంస్కరణలు చేపట్టాము. సామాన్యుడు వినియోగించే వస్తువులపై విధించే పన్నుపై సమీక్షించాము. ఈ సంస్కరణల వల్ల రేట్లు- బాగా తగ్గనున్నాయి' అని ఆమె అన్నారు. ఇకపోతే జీఎస్టీ లో సంస్కరణలకు మద్దతు తెలిపినందుకు అన్ని రాష్ట్రాలకు



ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు లేఖ రాసినట్లు- చెప్పారు. పన్ను రేట్లను సవరించాలనే దానిపై రాష్ట్రాలు అభిప్రాయాలు చెప్పినప్పటికీ.. అవన్నీ సామాన్యుడికి ప్రయోజనం కలిగించేవేనని అన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రజలకు ఎంతో దోహదపడతాయన్నారు. జీఎస్టీ రేట్లలో మార్పునకు మద్దతు తెలియ జేసినందుకు ప్రతి ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశా. ఎన్ని తీవ్రమైన చర్చలు, వాదనలైనా చేయవచ్చు. చివరకు జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలతో దేశ ప్రజలకు ఉపశమనం కలిగింది. ఇందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేఖ రాశానని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే సవరణలే ఉన్నాయని, వీటికి వ్యతిరేకంగా మాట్లాడే అవకాశమే లేదన్నారు. దేశ ప్రయోజనాల కోసం అందరూ ఒక్కతాటిపైకి రావడం సంతోషకర విషయమన్నారు.రేట్ల తగ్గింపుపై రాష్ట్రాలు ఎప్పుడూ అనుకూలంగానే ఉంటాయని, అయితే, వారి ఆందోళనంతా రాబడిలో కోతపైనే ఉంటుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. తాజా తగ్గింపుతో రాష్ట్రాలకే కాకుండా కేంద్రం కూడా ఆదాయం కోల్పోతుందన్న విషయం వారికి చెప్పాను. రేట్లు- తగ్గితే ప్రజలు కొనుగోలు చేస్తారు. తద్వారా కోల్పోయిన ఆదాయాన్ని ప్రభుత్వాలు భర్తీ చేసుకోవచ్చు. ఈ విషయంతోనే ఏకాభిప్రాయం కుదిరిందని కేంద్ర మంత్రి వివరించారు. ఇదిలాఉంటే, ఇటీవల తీసుకున్న జీఎస్‌టీ- కొత్త రేట్లు- సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్న విషయం తెలిసిందే.

## ఎడ్లబండిపై గణనాథుడి ఊరేగింపు

**- ఆదిలాబాద్ పట్టణంలో ఊరేగించిన భక్తులు**

**ఆదిలాబాద్,సెప్టెంబర్6( వెలుతురు):**

గణనాథుడి ఊరేగింపు అంటే.. భారీ వాహనం.. డీజే శబ్దాలు.. ఇది ఇప్పటి -టె-ండ్. కానీ ఒకప్పుడు మాత్రం.. ఎడ్ల బండ్లపై గణనాథులను ఊరేగించేవారు. ఊరంతా డప్పు దరువుల మోత మోగేది. సంప్రదాయబద్ధంగా కొలాట ప్రదర్శనలు నిర్వహిస్తూ.. గణనాథులను ఊరేగించి.. అనంతరం చెరువుల్లో, నదుల్లో నిమజ్జనం చేసేవారు. అయితే అందుకు విరుద్ధంగా కొత్తగా అంటే.. భారీ వాహనాలు, డీజే శబ్దాలకు వ్యతిరేకంగా.. ఎడ్ల బండిపై సంప్రదాయబద్ధంగా గణనాథుడిని ఊరేగించి నిమజ్జనం చేశారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆవరణలో గణనాథుడు 11 రోజుల పాటు- పూజలందుకున్నాడు. ఇవాళ సాయంత్రం ఆ లంబోదరుడిని నిమజ్జనం చేశారు. అయితే ఎడ్ల బండితో పాటు- ఎడ్లను సుందరంగా అలంకరించారు. ఇక ఎడ్ల బండిపై గణనాథుడిని ఉంచి ఊరేగింపు చేశారు. ఎలాంటి హంగు ఆర్భాటాలకు తావివ్వకుండా.. చందా నది వరకు ఎడ్ల బండిపైనే విఘ్నేశ్వరుడిని తరలించారు. అనంతరం చందా నదిలో గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఈ గణేశ్ నిమజ్జనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు సురేందర్, నితీష్ కుమార్, రాజేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

# పుష్ప-3 ఖచ్చితంగా ఉంటుంది

## సైమా వేడుకల వేదికపై సుకుమార్




అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'పుష్ప. అవార్డులు, రివార్డులను సొంతం చేసుకున్న ఈ మూవీ దుబాయ్ వేదికగా జరిగిన 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా లోనూ సత్తా చాటింది. అత్యధిక నామినేషన్లు దక్కించుకున్న 'పుష్ప 2'.. ఏకంగా ఐదు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (అల్లు అర్జున్), ఉత్తమ నటి (రష్మిక), ఉత్తమ దర్శకుడు (సుకుమార్), ఉత్తమ సంగీత దర్శకుడు (దేవి శ్రీప్రసాద్), ఉత్తమ గాయకుడు (శంకర్ బాబు) విభాగాల్లో 'పుష్ప 2'కు అవార్డులు దక్కాయి. మరోవైపు 'పుష్ప3: ది ర్యాంపేజ్' పేరుతో మూడో భాగం రానున్నట్లు- గతంలో పోస్టర్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే, ఆ తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. అసలు 'పుష్ప 3' ఉంటుందా.. ఉండదా అన్న అనుమానాలకు సైమా వేదికగా సుకుమార్ క్లారిటీ- ఇచ్చారు. వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'పుష్ప 3' కచ్చితంగా ఉంటుందిగా..' అన్నారు. దీంతో అల్లు అర్జున్ అభిమానులు సంబర పడుతున్నారు. తాజాగా ఉస్తాద్ భగత్ సింగ్‌కు ఒక పాట షూట్ చేశారు. అది విని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. నాకు షేక్‌హ్యాండ్ ఇచ్చి 'అదరగొట్టావ్.. నీ పాటతో చాలా రోజుల తర్వాత నాలో డ్యాన్స్ చేయాలనే కోరిక కలిగించావ్' అని అన్నారు. ఆ మాటకు గాల్లో తేలిపోయానని దేవి శ్రీ ప్రసాద్ అన్నారు. మహేశ్ - రాజమౌళి ప్రాజెక్ట్ (ఎస్ఎస్ఎంబి29) కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. త్వరగా విడుదలవ్వాలని నేనూ ఎదురుచూస్తున్నా. కానీ మన చేతుల్లో ఏమీ లేదు. అంతా రాజమౌళి చేతుల్లోనే ఉందని సుధీర్ బాబు అన్నారు. నేను ప్రభాస్‌తో చేయనున్న ప్రాజెక్ట్ కోసం అందరూ వేచి ఉండండి. ఆయన డేట్స్ ఇవ్వగానే మొదలు పెట్టేస్తాం. మోక్షజ్ఞతో చేయనున్న సినిమా గురించి నిర్మాతలు ప్రకటించే వరకూ నేను రివీల్ చేయను అని ప్రశాంత్ వర్మ అన్నారు. పెద్ది సినిమా 50 శాతం పూర్తయింది. రామ్ చరణ్ అద్భుతంగా చేశారు ఇప్పటి వరకూ చూడని చరణ్‌ను ఈ సినిమాలో చూస్తారని రత్నవేలు తెలిపారు. నన్ను అభిమానించే ఆడియన్సే నాకు స్ఫూర్తి. నేను ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో అడుగులు వేస్తున్నాను. మీ అందరి సపోర్ట్ ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరుకుంటున్నా. మరింత కష్టపడి పని చేస్తానని మీకు ప్రామిస్ చేస్తున్నానంటూ భాగ్య శ్రీ బోర్సే అన్నాఉ. గతేడాది విడుదలైన సినిమాల్లో నాకు 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ', 'లక్కీ భాస్కర్' నచ్చాయని నిహారిక తెలిపింది.

# అట్టహాసంగా సైమా అవార్డుల వేడుక

సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' సైమా వేడుక దుబాయ్‌లో అట్టహాసంగా జరుగుతోంది. డ్యాన్స్‌లతో తారలు సందడి చేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన తెలుగు, కన్నడ నటీనటులు అవార్డులను సొంతం చేసుకున్నారు. మొదటి రోజు తెలుగు, కన్నడ చిత్రాలకు అవార్డులు అందజేశారు. 2024 సంవత్సరంలో విశేష ప్రతిభ కనబరిచిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కార ప్రదానం చేశారు. పుష్ప-2, కల్కి(ఔశ) చిత్రాలకు నాలుగు



విభాగాల్లో అవార్డులు వరించాయి. సైన్స్ ఫిక్షన్ జానర్‌తో తెరకెక్కి ప్రేక్షకుల్ని కొత్త లోకంలోకి తీసుకెళ్లిన 'కల్కి 2898 ఏడీ' ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఉత్తమ నటు-డిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా రష్మిక అవార్డులు సొంతం చేసుకున్నారు. ఉత్తమ దర్శకుడిగా సుకుమార్,. ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవి శ్రీప్రసాద్ నిలిచారు. ప్రైడ్ ఆఫ్ తెలుగు సినిమా విభాగంలో వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ పురస్కారం అందుకున్నారు.

# హైప్‌ను క్రియేట్ చేస్తున్న స్పిరిట్

## బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'స్పిరిట్'. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే భారీ స్థాయిలో హైప్‌ను క్రియేట్ చేస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సందీప్ రెడ్డి స్వయంగా ఒక షాకింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ మూవీ షూటింగ్ త్వరలో మొదలవుతుందన్నారు. ఇప్పటికే బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. యానిమల్ -టైంలో మాదిరిగానే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తిచేస్తే, సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో ముందే అర్థమవుతుంది. ఇది -టైమ్, ప్రొడక్షన్ బడ్జెట్ రెండింటినీ ఆదా చేస్తుంది అని అన్నారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా నిజాయితీగలవాడు, కోపం లేకుండా పని చేసే వ్యక్తి. స్టార్ అన్న అహంకారం ఆయనలో ఏమాత్రం లేదు. నేను ఊహించిన దానికన్నా ఎక్కువగా ఆయన ఈ సినిమాకు సహకరిస్తున్నారు. త్వరలోనే సెట్స్‌పైకి వస్తాం అని అన్నారు. 'బాహుబలి 2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్ రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా అని చెప్పారు. నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' -ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చిందని చెప్పారు. ఇక 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించ నున్నారని సమాచారం. ఇందులో ఒక పాత్ర పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా, రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. ఈ మాస్ మిక్స్ క్యారెక్టర్స్‌తో సినిమా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి హిట్స్ ఇచ్చిన సందీప్ నుంచి ఇది మరో బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ చిత్రం 2026 సంక్రాంతికి రిలీజ్ కానుంది. మరోవైపు ఫౌజీ (హను రాఘవపూడి డైరెక్షన్‌లో) చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. 'స్పిరిట్' కోసం సందీప్ రెడ్డి పెట్టిన కండిషన్ ప్రకారం, ప్రాజెక్ట్ ప్రారంభమైన తర్వాత ప్రభాస్ వేరే సినిమా చేయకూడదు. ప్రభాస్ దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు- సమాచారం. అందుకే షూటింగ్ షెడ్యూల్స్ అందుకు అనుగుణంగా ప్లాన్ చేస్తున్నారు.




# కాంతారా-2లో రిషబ్ యాక్షన్ సన్నివేశాలు

కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు. ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు- యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టు-లోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటు-లతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని



చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు. కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400 కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార చాప్టర్ 1'లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార'.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార 2'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ఓనం స్పెషల్.. సెలబ్రిటీల ఫొటోలు చూశారా.!

కేరళలో అతిపెద్ద పండుగల్లో ఒకటైన ఓనం వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. పది రోజుల పాటు జరిగిన ఈ పండుగ నేడు చివరి రోజుకి చేరుకుంది. దీంతో కుల, మత భేదం లేకుండా అందరూ కలిసి ఓనం పండుగను



జరుపుకుంటు న్నారు. ఇక ఓనం సందర్భంగా మలయాళీ సినీ ప్రముఖులు సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతున్నారు. పలువురు సినీ తారలు ఓనం సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఫొటోలు పంచుకున్నారు. అయితే ఈ ఫొటోలు ఒకసారి చూసుకుంటే..

# హాస్యాన్ని పండిస్తూ సాగే ప్రేమ కథ

## కొత్త తరహాలో ...లిటిల్ హార్ట్స్




ఈటీవీ విన్ ప్రొడక్షన్ నుంచి వస్తున్న మొట్ట మొదటి థియేట్రికల్ సినిమా 'లిటిల్ హార్ట్స్'. '90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్'తో యువతకు చేరువైన మౌళి తనూజ్ ఇందులో కథానాయకుడిగా నటించగా, ఆ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు ఆదిత్య హసన్ దీనికి నిర్మాత కావడం విశేషం. అఖిల్ (మౌళి తనూజ్) చదువుల్లో అంతంత మాత్రమే. అందుకే ఎంసెట్‌లో ర్యాంక్ రాదు. పేమెంట్ సీట్‌తో ఏదో ఒక కాలేజీలో ఇంజినీరింగ్ చేరాలనుకుంటాడు. కానీ, తండ్రి గోపాలరావు (రాజీవ్ కనకాల) మాత్రం లాంగ్ టర్మ్ కోచింగ్‌కి పంపిస్తాడు. కాత్యాయని (శివానీ నాగారం)ది కూడా అదే కథే. ఆమె తల్లిదండ్రులిద్దరూ డాక్టర్లే. తమ కూతురిని కూడా డాక్టర్‌గా చూడాలనేది వాళ్ల లక్ష్యం. అందుకే కాత్యాయని కూడా ఇంటర్ తర్వాత లాంగ్‌టర్మ్ కోచింగ్‌లో చేరుతుంది. అక్కడే అఖిల్, కాత్యాయని పరిచయమవుతారు. ఆ పరిచయం ప్రేమకు దారితీస్తుంది. అఖిల్ తన మనసులో మాటని బయట పెడతాడు. అప్పుడు కాత్యాయని తనకు సంబంధించిన ఓ విషయాన్ని బయట పెడుతుంది. దాంతో ఈ జంట ప్రేమకథలో ఓ పెద్ద మలుపు తీసుకుంటుంది. స్కూల్ డేస్‌లోనూ... కాలేజీలోనూ మొగ్గ తొడిగిన ప్రేమకథలతో తరచూ సినిమాలు వస్తూనే ఉంటాయి. క్యాంపస్ స్టోరీలుగా, రొమాంటిక్ కామెడీ కథలుగా అవి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితం. వాటికి భిన్నంగా కోచింగ్ సెంటర్ నేపథ్యంలో సాగే ప్రేమకథతో ఈ చిత్రం రూపొందింది. ట్రైలర్‌లో చెప్పినట్టే అంతగా చదువు అబ్బని ఓ అబ్బాయి, అమ్మాయి చుట్టూ తిరిగే కథ ఇది. చాలా సింపుల్‌గానే ఉంటుంది. కానీ, కావల్సినంత ఫన్‌ని పండిస్తుంది. యువతరం నేపథ్యంలో సాగే ఇలాంటి సరదా సరదా సినిమాలు ఈ మధ్య కాలంలో రాలేదు. హీరోకి ముందే ఓ ప్రేమకథ ఉన్నా... హీరోయిన్‌కి దగ్గరయ్యేందుకు అతను చేసే ప్రయత్నాలే ప్రధానంగా ప్రథమార్ధం సాగుతుంది. తన కొడుకు గురించి ఐఐటీ-, ఎన్ఐటీ- అంటూ పెద్ద పెద్ద కలలు కని, నిరాశచెందే ఓ ఫ్రస్ట్రేటెడ్ తండ్రిగా రాజీవ్ కనకాల.. అంతే ఫ్రస్ట్రేషన్‌తో కనిపించే హీరో ఫ్రెండ్ మధు (జయకృష్ణ) చేసే సందడి ప్రథమార్ధానికి హైలైట్. కాత్యాయని పాట చుట్టూ అల్లిన సన్నివేశాలు ద్వితీయార్ధానికి మరింత బలాన్ని ఇచ్చాయి. రచనలో ఉన్న బలం అది. హీరోయిన్ ఇంట్లో సన్నివేశాలు, హీరో తమ్ముడు చేసే అల్లరి, బాహుబలి రిజల్ట్‌ని హీరోహీరోయిన్ల ప్రేమకథతో ముడిపెడుతూ సినిమాని నడిపించిన తీరు... ఇలా ప్రతి ప్రయత్నం, ప్రతి పాత్ర నవ్వులు పంచేదే. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన హాస్యం ఈ సినిమాకి కలిసొచ్చే మరో అంశం.



# ఉత్తరాది వరదలను జాతీయ విపత్తుగా గుర్తించాలి

**- ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో సహాయ,పునరావాలు చేపట్టాలి**

**- కేంద్రానికి సిపిఎం ప్రధానకార్యదర్శి బేబీ డిమాండ్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్6( వెలుతురు):**



ఉత్తర భారతదేశంలో వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి అసాధారణ పరిస్థితిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన చేశారు. ఈ భారీ విపత్తును ఎదుర్కోవడంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. సహాయ, పునరావాస చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభావిత రాష్ట్రాలన్నింటిలోనూ సీపీఐ(ఎం) బృందాలు చురుగ్గా పనిచేస్తున్నాయని, ఆయా రాష్ట్రాల్లో సహాయక చర్యల్లో పాల్గొనాలని సీపీఐ(ఎం) తన కార్యకర్తలందరికీ పిలుపునిచ్చింది. బాధిత ప్రజలకు సహాయం అందించడానికి నిధులు సేకరించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ భారీ వర్షాలు, వరదలు మరియు కొండచరియలతో అతలాకుతలమవుతున్నాయని తెలిపారు. ఈ తీవ్ర విపత్తులో ప్రాణనష్టం సంభవించడం పట్ల సీపీఐ(ఎం) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంజాబ్ అత్యంత ప్రభావితమైందని, రాష్ట్రంలోని 23 జిల్లాలు వరదల బారిన పడ్డాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం, రాష్ట్రంలోని 1655 గ్రామాల్లోని సుమారు 3 లక్షల ఎకరాల పంటలు పాక్షికంగా లేదా పూర్తిగా మునిగిపోయాయని, 4 లక్షలకు పైగా ప్రజలు ప్రత్యక్షంగా ప్రభావితమైనట్లు- పేర్కొన్నారు. అనేక ఆనకట్టల నుండి విడుదల చేయబడిన మిగులు నీటితో పాటు- భారీ వర్షాలు బియాస్, స-÷-లటె-జ్, రావి మరియు ఘగ్గర్ నదులు పొంగిపొర్లాయని తెలిపారు. ఫలితంగా వరద పంజాబ్, హర్యానాలలోని పంటలకు తీవ్ర నష్టం కలిగించిందని తెలిపారు. హర్యానాలో 12 జిల్లాల్లోని 1,402 గ్రామాలలో విస్తరించి ఉన్న దాదాపు 2.5 లక్షల ఎకరాల్లో పంటలు పూర్తిగా నాశనమయ్యాయని పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో కుండపోత వర్షం, వరదల కారణంగా వేల ఎకరాల వరి నేలకొరిగిందని, 170 మందికి పైగా మరణించినట్లు- సమాచారముందని తెలిపారు. రాజస్థాన్, ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలలో కూడా విస్తృత నష్టం జరిగిందని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 320 మందికి పైగా మరణించడంతో పాటు-, చాలా మంది గల్లంతు అయినట్లు- సమాచారముందని తెలిపారు. ప్రజా మౌలిక సదుపాయాలు, భూమి మరియు ఇళ్ళు, పశువులు, పండ్ల చెట్లు-, నిలబడి ఉన్న పంట వాహనాలు, గోశాలలు భారీగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. సిమ్లా మరియు కులులోని ఆపిల్ తోటలు నాశనమయ్యాయని, దాదాపు 25,000 ఎకరాల ఉద్యానవన భూమికి నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు. ఉత్తరాఖండ్ కూడా ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో చాలా మంది గల్లంతు అయినట్లు- నివేదికలు వెలువడ్డాయని తెలిపారు.

# బైరాన్‌పల్లి మారణహోమం

## బైరాన్‌పల్లిలో నిజాం సైన్యం, పోలీసులు, రజాకార్ల మారణ హోమం. తేది 27-08-1948

## దోచుకోవడం, మానభంగాలు చేయడమే ప్రవృత్తిగల నిజాం ప్రైవేట్ సైన్యం రజాకార్లు



బైరాన్‌పల్లి బురుజు ముందు కొందరు నిజాం పోరాట యోధులు..(ఫైల్ ఫోటో)

Part -5

బైరాన్‌పల్లిలో మారణహోమం చేశారు. అది జలియన్ వాలాబాగ్ దురంతాన్ని తలపించింది.. బైరాన్‌పల్లి గ్రామం వరంగల్ జిల్లా జనగామ తాలూకాలో ఉన్నది. నిజాం సైన్యం ఒక్కరోజే 94 మందిని వరుసగా నిలబెట్టి కాల్చి చంపింది. మొదట కొద్ది సంఖ్యలో వచ్చిన రజాకార్లను బైరాన్‌పల్లి గ్రామస్తులు, దళనాయకులు కలిసి తరిమికొట్టారు.అది గ్రామస్తుల్లో ఉత్సాహం నింపింది.. దీనికి ప్రతీకారచర్యగా రజాకార్లు పెద్దయెత్తున దాడి చేస్తారని భావించిన ఉద్యమకారులు ఇతర ప్రాంతాల నుంచి బలగాలను రప్పించుకొని అప్రమత్తంగా ఉన్నారు. వారు ఊహించినట్టే 300 మంది రజాకార్లు రెండవసారి దాడికి వచ్చారు. ఈదాడిలో ఆరుగురు రజాకార్లు చనిపోయారు. మిగిలినవారు ప్రజల ప్రతిఘటన తట్టుకోలేక పారిపోయారు. మూడవసారి మళ్ళీ జరిగిన దాడిలో 8 మంది రజాకార్లు, నాలుగవసారి జరిగిన దాడిలో 10 మంది రజాకార్లు, నిజాం పోలీసులు చనిపోయారు..

### రంగంలోకి నిజాం సైన్యం..

బైరాన్‌పల్లి దాడులను నిజాం ప్రభుత్వం సవాలుగా తీసుకుంది. డిప్యూటీ కలెక్టర్ ఎక్బాల్ హుస్సేన్ నాయకత్వంలో 400 మంది నిజాం సైనికులు, పోలీసులు, రజాకార్లు కలిసి రాత్రిపూట బైరాన్‌పల్లి, కూటిగల్ గ్రామాల మీద విరుచుకు పడ్డాయి. గ్రామాలను చుట్టుముట్టిన సైన్యం మోర్టార్లతో బుఱుజు మీద గుండ్లవర్షం కురిపించింది. గ్రామదళాల వద్దనున్న నాటు తుపాకులు వారిపై ఏమాత్రం ప్రభావం చూపించలేకపోయాయి. పారిపోయిన వారు పారిపోగా సైన్యానికి పట్టుబడ్డ 94 మందిని పాశవికంగా కాల్చిచంపారు. 63 మంది మహిళలను వివస్త్రులను చేసి బతుకమ్మలాడించి ఆపై మానభంగాలు చేసారు. అదేరోజు కూటిగల్ గ్రామంలో 14మందిని కాల్చి చంపారు నిజాం సైనికులు. ఈదాడిలో ఇద్దరు డీఎస్పీ లు,ఇద్దరు సబ్ కలెక్టర్లు కూడా పాల్గొన్నారు..

ఇక్కడి పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోయింది..



# రాష్ట్రవ్యాప్తంగా నిమజ్జనాలు

**- ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనంతో పూర్తియని తొలిఘట్టం**

**- ఉద్యం వరకు నిమజ్జనాలు సాగుతాయన్న డిజిపి**

**హైదరాబాద్,సెప్టెంబర్6( వెలుతురు):**

ఖైరతాబాద్ గణనాథుడి నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రధాన ఘట్టం ముగిసిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా నిమజ్జనకార్యక్రమం జరగడంతో ప్రజలతో పాటు, పోలీసుకలు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే నిమజ్జనం ముగిసిన అనంతరం డీజీపీ జితేందర్ మీడియాతో మాట్లాడారు.

విజయవంతంగా ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం ముగిసింది. గత ఐదేండ్ల నుంచి విజయవంతంగా నిమజ్జనం సాగుతుంది. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో నిమజ్జన పక్రియ కొనసాగుతుందన్నారు. బాలాపూర్ గణేష్ కూడా నిమజ్జనానికి బయలుదేరింది.. సాయంత్రం 4 గంటల్లోపు బాలాపూర్ గణనాథుడు నిమజ్జనం అవుతుంది. సాయంత్రం ట్యాంక్ బండ్, హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో నిమజ్జనాలకు వినాయకులు తీసుకొస్తున్నారు.

ప్రజలు, మండపాల్లో వినాయకుడిని త్వరగా నిమజ్జనానికి తీసుకు రావాలి. పోలీసుల సూచనలు పాటిస్తూ భక్తులు ముందుకు వెళ్ళాలని డీజీపీ సూచించారు. నిమజ్జన పక్రియ నేపథ్యంలో హైదరాబాద్ నగరమంతా పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశామన్నారు. 8 వేల మంది పోలీసులను ఇతర జిల్లాల నుంచి తెప్పించి భద్రతా ఏర్పాటు- చేశాం. రాచకొండ, హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్‌లో బందోబస్తు పెట్టాం.

ఎప్పటికప్పుడు నిమజ్జనాల పక్రియను డీజీపీ ఆఫీసులో, బంజారాహిల్స్ ఐసీసీసీలో మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ బైంసాలో నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. వరంగల్ జిల్లాలో నిన్న నిమజ్జనం పూర్తయింది. రాష్ట్రంలో 1.60 లక్షలు విగ్రహాలు పెట్టారు.. 80వేలు పూర్తయ్యాయి.. 36 వేలు పెండింగ్ ఉన్నాయి.. ఇంకా నిమజ్జనాలు కొనసాగుతున్నయని డీజీపీ తెలిపారు




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com